
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 1, మే, 2023 | 16 పేజీలు


## సీఎం కేసీఆర్ తెలంగాణ సచివాలయంను అద్భుతంగా తీర్చిదిద్దారు



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 16లో..

## చెరువులను చెరబట్టిన
# మట్టి మాఫియా

రోజుకు లక్షల్లో వ్యాపారం

జెసిబి ప్రొక్లైనర్లతో మట్టి తోడుతున్న వైనం

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్:

డిమాండ్‌కు తగ్గట్టుగా మట్టిదొరకపోవడంతో మట్టికొరత తీవ్రంగా ఉండటంతో మట్టి మాఫియాకు చెరువులపై తమ చూపు పడింది. దీంతో చెరువులను గుత్తాపట్టి రోజుకు లక్షల రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారు.

13 లో..



## కొత్త సచివాలయంతో ప్రజలకు
# ప్రయోజనమేంటీ



- పారదర్శకతలేని బీఆర్ఎస్‌పార్టీ పరిపాలన
- రాబడి వచ్చే శాఖలపైనే దృష్టి
- రాష్ట్రంకోసం పోరాడిన నిరుద్యోగులు కొలువులకోసం కొట్లాట
- యువత, విద్యార్థి పక్కదారి పడితే సమాజం విస్ఫోటనమే..!
- సీఎల్‌పీ నేత భట్టివిక్రమార్క

2 లో..

# ఐటిడిఏలో ఏం జరుగుతోంది?

ఈ ఇసుకాసురుల వ్యవహారం ఇక్కడెందుకు

ఆశ్రమ స్కూల్‌లలో అభివృద్ధి పనుల నిధుల దుర్వినియోగం

బయట వ్యక్తులు, ఆఫీసు అధికారులతో కుమ్మక్కేమిటి...?

పీవోకు తెలియకుండా గూడుపుఠాణీ పనులు

ముదిరిపాకాన పడిన ముగ్గురు పెద్దసార్ల తతంగం

మరోసారి రంగ ప్రవేశానికి ఏసీబీ అధికారులు

ఆ ముగ్గురి అధికారులపైనే ఇంటెలిజెన్స్ ఆరా ..



2 లో..

## మంత్రి సత్యవతిని
# సత్కరించిన కలెక్టర్, ఎస్పీ



ములుగు, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ములుగు జిల్లా ఇంచార్జీ మంత్రి సత్యవతి రాథోడ్‌ను ములుగు కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్







# ఐటిడిఏలో ఏం జరుగుతోంది?



తాడ్వాయి, ప్రభాతవార్త : ఆదివాసీల అభివృద్ధి కోసం నెలకొల్పిన ఐటిడిఏలో ఏం జరుగుతోంది ..? అని ఇంటెలిజెన్స్ నిఘా విభాగం అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం రెండు రోజుల క్రితం ఇద్దరు సివిల్ దుస్తుల్లో ఐటిడిఏ ఆఫీసును సందర్శించినట్లు తెలిసింది. పలు క్యాబిన్‌లలోకి వెళ్ళి పలు విషయాలను అటెండర్‌లను కౌంటర్‌లలో ఉండి పనులు చేస్తున్న ఉద్యోగులను అడిగినట్లు సమాచారం. ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన ఓ పెద్ద సారూ .. మరొకరు ఏసీబీ విభాగానికి చెందిన అధికారి వచ్చి వెళ్ళినట్లు తెలిసింది. ఒక క్యాబిన్‌లో అడుగుతుండగా విషయం పై అంతస్తులో ఉన్న విద్యావిభాగం పనిచేస్తున్న పెద్దాయనకు చెవిలో పడినట్లు, దీంతో ఆయన మిగతా ఇద్దరు కార్యాలయ నిర్వహణ చేస్తున్న, మరో పెద్దాయనకు ఫోన్ ద్వారా చెప్పినట్లు, దీంతో అప్రమత్తం చేసినట్లు సమాచారం. ఇదంతా గుస గుస వ్యవహారంగా మారడంతో కొంత సమయంలో నడిచినట్లు తెలిసింది. ఆ రోజంతా ఆఫీసులో నిశ్శబ్దవాతావరణం నెలకొందని కార్యాలయంలో పనిచేస్తున్న క్రింది స్థాయి అధికారులు, సిబ్బంది అనుకోవడం బయటకు పొక్కింది. అసలు ఐటిడిఏలో ఏం జరుగుతోంది. పీవో దృష్టి ఎందుకు పెట్టడం లేదు. పీవోకు తెలియకుండా గుట్టుగా ఆ ముగ్గురు అధికారులకే వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. అడ్డదారుల్లో పనులు చేస్తూ బయట వ్యక్తులతో చేయించడం ఆ విషయాన్ని గుట్టుగా ఉంచడం వంటి ఉదంతం జరుగుతుందనే విమర్శలు వస్తున్నాయి.

**ఆ ముగ్గురు అధికారులు ఎవరో ...?**

వ్యవహారాన్ని నడిపించేది ఆ ముగ్గురు అధికారులు ఎవ్వరో అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఏసీబీ అధికారుల టీం ఐటిడిఏకు వచ్చింది. ఆ ముగ్గురు అధికారుల కోసమే, కానీ అనుకోకుండా చిన్న తిమింగలాలు పట్టుపడ్డాయి. కానీ ఇంజనీరింగ్ విభాగంలో పెద్ద మనిషి నిర్వహణపై ఏసీబీ అధికారులకు అవినీతి చిట్టా చేతికి చిక్కినట్లు సమాచారం. జిల్లా పెద్ద క్యాడర్‌తో పరిచయాలు ఉండి ఇంజనీరింగ్ పనుల్లో కోట్ల నిధులను పర్సంటేజీల రూపంలో దండుకోవడం జరుగుతుందని ఆరోపణలు వస్తున్నాయి. పనులు చేసిన కాంట్రాక్టర్‌లు ఆఫీసుకు వెళితే కలవద్దని చెప్పడం, లేకుంటే ఫోన్ చేస్తే లిఫ్ట్ చెయ్యడు. ఇదంతా అందికి తెలిసిన విషయమే. మిగతా ఇద్దరిని ఎవరన్నది తెలుసుకుని పట్టుకోవాలనే దిశగా రెండు విభాగాలకుచెందిన ఉన్నతాధికారులు ఐటిడిఏను సందర్శించి ఉంటారని బయటకు తెలుస్తుంది. ఆ ఇద్దరు ఎవరో తెలుస్తుందని అన్నారు.

**గట్టు రట్టు అవుతుందా ..?**

అణచివేతకు గురవుతున్న కిందిస్థాయి



గతంలోనే ఏసీబీకి ఆ ముగ్గురు చిక్కలేదు. అనంతరం నెలరోజుల పాటు విద్యావిభాగం అధికారి 20 రోజుల పాటు కార్యాలయ నిర్వహణ సెలవుపెట్టి వెలిసినట్లు, ఈ విషం బయటకు తెలియకుండా మూసివేశారు. ఈ సారి అయినా వీళ్ళ గుట్ట రట్టవుతుందా .. వీళ్ళ అవినీతి దందా బయటకు పడకుండా కింది స్థాయి అధికారులు, సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి నోర్లు మూపిస్తున్నారు. బయటకు చెపితే మీ నౌకర్లు పోతాయని బెదిరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి ఈ సారి మాత్రం తప్పించుకోలేరని తెలుస్తుంది. ఆశ్రమ స్కూల్‌లలో అక్రమ డిప్యూటేషన్‌లు ఏడాది కాలం పాటు నడిపించారు. ఇప్పటికే నడుస్తునే ఉన్నాయి ఏమి తెలియనటి టీచర్లలను డిప్యూటీ వార్డన్‌లను పంపించడం జరుగుతుంది. అండిగినంత దండుకొని ఆర్డర్‌లు ఇవ్వడం చేస్తున్నారు. ఈ విషయం కాస్తా బయట పడడంతో గిరిజన కమిషనర్ దృష్టికి వెళ్ళింది. నెల రోజుల క్రితం అక్రమ డిప్యూటేషన్‌లను వెనక్కి తీసుకుని అదే స్థానంలో ఉపాధ్యాయులను నడిపిస్తున్నారు.

# కొత్త సచివాలయంతో ప్రజలకు ప్రయోజనమేంటీ





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : సీఎల్‌పీ నేత భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదివారం జనగామ జిల్లాకేంద్రం నుంచి ప్రారంభమై పెంబర్తి శివారులోని కాకతీయ కళాతోరణం జిల్లా సరిహద్దు వరకు చేరుకుంది. దారి పొడవునా ప్రజలు పాదయాత్రకు బ్రహ్మరథం పట్టగా సీఎల్‌పీ నేత భట్టివిక్రమార్క మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్యతో కలిసి నేరుగా ప్రజలను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పెంబర్తి గ్రామ శివారులో తాటిముంజలు విక్రయించే బాలునాయక్ తన అభిమానాన్ని చాటుకున్నారు.

పెంబర్తి గ్రామంలోని శంకర్ హోటల్ చేరుకున్న పాదయాత్రకు శంకర్ కనకలక్ష్మీ దంపతులు తమహోటళ్ వద్దకు తీసుకువెళ్లి చాయ్ తాగించి వారి అభిమానాన్ని చాటారు. అనంతరం పెంబర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌పార్టీ పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, పారదర్శక పరిపాలన లేదని, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖలు మినహా మిగతా శాఖలను గాలికి వదిలేశారని ఆరోపించారు. టీఆర్‌ఎస్ పాలనలో పోలీసులు వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాబడి వచ్చే శాఖలపై దృష్టిపెట్టి ప్రజాసంపదను దోపిడీ చేస్తున్నదని, తెలంగాణ ప్రజల బతుకులు బాగుపడి వారి జీవితాల్లో వెలుగులు నిండితే అది నిజమైన అభివృద్ధి అని ఇండ్లు లేక ప్రజల్లు అల్లాడిపోతుంటే ప్రభుత్వం కొత్త సచివాలయం కట్టుకుంటే ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. కేసీఆర్‌ది రాజుల మనస్తత్వం అని ప్రజల మీద పడి సంపదను దోపిడీ చేసి ఆనాడు రాజులు రాజభవనాలు కట్టేవారని, ప్రజలు ఆకలి కేకలతో ఆహాకారాలు చేస్తున్నా పట్టించుకునే వారు కాదని ఇప్పుడు కేసీఆర్ చేస్తున్నది కూడా అదేనని విమర్శించారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో నిరుద్యోగులు తిరిగి కొలువులకోసం కొట్లాడాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు. విద్యార్థి, యువత మేధస్సు పక్కదారి పడితే సమాజానికి విస్ఫోటనం పేలినంత ప్రమాదకరం అవుతుందని హెచ్చరించారు.

# అనుమానాస్పదంగా వివాహ మహిళ మృతి

**- భర్తే చంపి ఆత్మహత్యగా సృష్టించాడని పోలీసులకు తల్లి ఫిర్యాదు**

**- పరారీలో భర్త**



చంద్రుగొండ, ఏప్రిల్ 30 – ప్రభాతవార్త: అనుమానం పెనుభూతంగా మారింది... కట్టుకున్న భార్యనే కడతేర్చే స్థాయికి తీసుకుపోయింది... కట్టుకున్న వాడే కాలయముడు అయినాడు... చివరి వరికి కలిసిమెలిసి ఉంటామని ప్రేమించి పెళ్లి చేసుకున్న కసాయి భర్త చేతిలో హత్యకు గురైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో కుక్కమూడి శ్రావణి (23) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది. మృతురాలికి మూడు సంవత్సరాల పాపతో పాటు బాబు , భర్త కుక్కముడి దివ్యతేజ్‌కుమార్ ఉన్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం దివ్య తేజ్ కుమార్ తన ఇంటి పక్కనే ఉన్న శ్రావణిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కొంత కాలంగా వారి కాపురం మంచిగానే ఉన్నా తర్వాత నిజ రూపం బయటికి వచ్చింది. గొడవలలోనే సంసారాన్ని నెట్టుకొనూనంత మూడు సంవత్సరాల అమ్మాయితో పాటు మా ఒక అబ్బాయి ఇదనదరు పిల్లలకు జన్మనిచ్చారు. తరచూ అనుమానిస్తూ చిత్రహింసలకు గురి చేస్తున్నట్లు శ్రావణి తల్లికి పలుమార్లు తెలిపినా... భరతపై పోలీస్ స్టేషన్‌లో పలుమార్లు ఫిర్యాదు చేసినా సర్ది చెప్పి మరలా భర్త వదనదకే పంపించేయడంతో ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో భార్యాభర్తల మధ్య ఘర్షణ జరిగి శ్రావణిని తన పిల్లల ముందే చితకబాదినట్లు ఆ చిన్నారి తెలపడం ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ ఘర్షణలో ఏం జరిగిందో ఏమీ తెలియదు కానీ శ్రావణి మాత్రం ఫ్యాన్‌కు వేలాడుతూ మృతి చెందినట్లు చుట్టుపక్కల వారు చూడటంతో అప్పటికే భరతత పరారయ్యాడు. భర్త కుటుంబ సభ్యులు ఫ్యాన్‌కు వేలాడుతున్న శ్రావణిని కిందికి దించి పడుకోబెట్టినట్లు తెలుస్తుంది. పక్కనే ఉన్న శ్రావణి తల్లి రాధ వచ్చి విగత జీవిగా పడి ఉన్న తన బిడ్డను చూసి బోరున విలపించింది. తన బిడ్డను చంపి ఉరేసుకొని ఆత్మహత్యగా చిత్రీకరిస్తారా అంటూ బోరున విలపించింది. మృతురాలి భర్తతో పాటు మరో ఆరుగురిపై మృతురాలి తల్లి రాధా పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# వికాస వేదిక ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీకు ఘననివాళి

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : మహాకవి శ్రీశ్రీ జయంతి సందర్భంగా ఖమ్మం నగర శివారులోని శ్రీశ్రీ విగ్రహానికి వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో కవులు, రచయితలు పూలమాలలతో ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ అధ్యక్షులు బుక్కా సత్యనారాయణ మాట్లాడుతూ .. శ్రీశ్రీ సాహిత్యం చైతన్యం స్ఫూర్తి రగిలించేదిగా ఉండి సమాజానికి మార్గదర్శికంగా ఉందని అన్నారు.

సమసమాజ స్థాపనకు విప్లవ బీజాలు నాటిన తన సాహిత్యం నేటి తరానికి స్ఫూర్తి అని ప్రధాన కార్యదర్శి లెనిని శ్రీనివాస్ అన్నారు. నామవరపు కాంతేశ్వరరావు, రేళ్ళ శ్రీనివాస్, మలిశెట్టి కృష్ణమూర్తి, నల్ల కృష్ణ, భారతి శ్రీనివాస్, శైలజా శ్రీనివాస్, కొత్త శంకర్‌రెడ్డి, తమ స్వీయ కవితలు పాడి ఆలపించారు. ఈ కార్యక్రమంలో చిన్న హుస్సేన్, జయవాసు, గరిడేపల్లి శోభనాద్రి, వీరభద్రం, పుల్లయ్య, గుమ్మడి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాలీ ఆటో ఢీకొని వ్యక్తిమృతి

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ట్రాలీ ఆటో ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు గ్రామంలో ఆదివారం జరిగింది. సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌నుంచి హన్మకొండకు వెళ్లుతున్న గూడ్స్ ట్రాలీ ఆటో డ్రైవర్ చాగల్లు గ్రామం చేరుకున్న క్రమంలో జాతీయ రహదారిపై ట్రాలీ ఆటోను నిర్లక్ష్యంగా నడపడం వల్ల చాగల్లు గ్రామానికి చెందిన జాపర కొండపెంటయ్య (50) అనే వ్యక్తిని ట్రాలీ ఆటో ఢీకొట్టడం జరిగింది. ఈఘటనలో పెంటయ్య తలకు తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడన్నారు. మృతుడి కుమారుడు జాపరకొండ రాజు ఫిర్యాదు మేరకు ట్రాలీ ఆటో నడుపుతున్న రేగొండ మండలం రూపురెడ్డిపల్లి గ్రామానికిచెందిన డ్రైవర్ ఎండి.అంకూష్‌పై కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



## ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య



**చెన్నారావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగుచూసింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని దర్మతండా గ్రామశివారు హట్యతండాకు చెందిన బాదావత్ భద్రు(30) అనే వ్యక్తి డ్రైవర్‌తో పాటు కూలీ పనులకు వెళుతుంటాడన్నారు. సరైన ఉపాధిలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నాడన్నారు. నెలరోజులుగా కూలీ పనులు చేస్తున్నాడన్నారు. 22న పనినిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి రాలేదన్నారు. పలు చోట్ల వెతికినా ఆచూకి లభించలేదన్నారు. ఈ క్రమంలో ఎల్లాయిగూడెం వద్ద గుర్తు తెలియని శవం స్థానికుల ద్వారా తెలుసుకున్నామన్నారు. మృతుడు భద్రుగా నిర్ధారించడం జరిగిందన్నారు. అప్పటికే మృతిచెంది నాలుగు రోజులు కావస్తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు మనస్థాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. కాగా మృతునికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## విద్యుత్‌షాక్‌తో పాడిగేదె మృతి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

విద్యుత్‌షాక్‌తో పాడిగేదె మృతిచెందిన సంఘటన మండలంలోని ఖాదర్‌పేట గ్రామ సమీపంలో ఆదివారం నెలకొంది. గ్రామంలోని ముస్కు రాజుకు చెందిన పాడిగేదెలు రోజుమాదిరిగానే మేత కోసం వెళ్లాయన్నారు. స్థానిక నెంబర్ వన్ కాలనీ సమీపంలో తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి షాక్‌కు గురయ్యాయన్నారు. ఈ ప్రమాంలో ఓ గేదె అక్కడికక్కడే మృతిచెందగా మరో గేదెకు గాయాలయ్యాయన్నారు. విద్యుత్ తీగలు తెగిపడటం మూలంగానే ఈ ప్రమాదం జరిగిందన్నారు. వీటి విలువ సుమారు 90వేలు ఉంటుందన్నారు. ఇందుకు విద్యుత్‌శాఖ అధికారులు బాధ్యత వహించి బాదిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

## వైన్ షాపులో చోరి

**నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

పట్టణంలోని పాఖాల రోడ్డు జయలక్ష్మి సెంటర్‌లో ఉన్న హైందవే లక్ష్మిసాయి వైన్స్ షాపులో శనివారం రాత్రి చోరి జరిగింది. షాపు యజమాని గంప రాజేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు క్రయ విక్రయాలు జరిపిన అనంతరం షాపు మూసి పోయామని ఆదివారం ఉదయం వచ్చే సరికి షాపు వెనుక తలుపులు పగలగొట్టి లోనికి ప్రవేశించిన దొంగలు రూపాయలు 30వేల విలువ చేసే మద్యం బాటిల్లను అపహరించుకుపోయినట్లు తెలిపారు. ఇట్టి విషయాన్ని స్థానిక ఎక్సైజ్ అధికారులకు తెలిపామని గంప రాజేశ్వర్ తెలిపారు.

## 100వ మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన బిజెపి నాయకులు



**నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమంను మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలో డివిజన్ కోఆర్డినేటర్ మండల కార్తిక్‌గౌడ్, బూత్ అధ్యక్షులు కొమ్ము కుమార్, పెండాల విజయ్ ఆధ్వర్యంలో మాజీ శాసన సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామస్తులు వీక్షింప చేసే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాన్‌కిబాత్ డివిజన్ కోఆర్డినేటర్ మండ కార్తిక్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి నెల చివరి ఆదివారం రోజు జాతిని ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగిస్తారని తెలియజేస్తూ 3 అక్టోబర్ 2018 అధికారికంగా ప్రారంభమైన కార్యక్రమం ఈ రోజు 100వ ఏపిసోడ్ జరుగుతోందని ప్రధానమంత్రి స్వరం, ఆలోచనలను భారతదేశంలోని సామాన్య ప్రజలకు అందించడం లక్ష్యంగా పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కొమ్ము కుమార్, పెండాల విజయ్, కమిటీ సభ్యులు వేమునూరి మల్లయ్యచారి, అర్శనపల్లి రాంచందర్‌రావు, అన్నబోయిన సాంబయ్య, వాసూరి మల్లేషం, గ్రామస్తులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు

**ముదిగొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ః**

మండలంలోని బాణాపురం గ్రామంలో బాణా డెవలప్మెంట్ ఫౌండేషన్, పూర్వ విద్యార్థుల సంఘం, గ్రామ పంచాయితీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు మద్యపానం, రహదారి భద్రత, 10వ తరగతి తర్వాత విద్యా ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బానా డెవలప్మెంట్ ఛైర్మన్ ఆవుల భాస్కర్‌రెడ్డి (రిటైర్డ్, ఐఆర్ఎస్) డా॥ జి ప్రసాద్‌రావు, డా॥ విద్యాసాగర్, ట్రాఫిక్ సీఐ అంజలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి డా॥ ప్రసాద్‌రావు మాట్లాడుతూ.... మద్యపానానికి విద్యార్థులు చాలా దూరంగా ఉండాలని మత్తు పదార్ధాల వల్ల ఆరోగ్యం క్షీణించి బంగారు జీవితాన్ని కోల్పోతారని తెలిపారు. అనంతరం ట్రాఫిక్ సీఐ అంజలి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ..... యువత వాహనాలను అతివేగంగాను, ప్రమాదకరంగాను నడపడం వలన ప్రమాదాలు జరిగి బంగారు జీవితాన్ని కోల్పోతున్నారని తెలిపారు. అదే విధంగా ప్రతి ద్విచక్ర వాహనాన్ని నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెంట్ ధరించాలని అన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహానాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు సూచించారు. 10వ తరగతి అనంతరం విద్యార్థులు ఏఏ గ్రూపులు తీసుకుంటే ఏమి ఉపయోగాలు అనే విషయాలను వి వీరలక్ష్మి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆవుల రమా లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ చింతకాయల రామారావు, సీనియర్ నాయకులు పచ్చ సీతారామయ్య, వట్టికూటి వెంకటేశ్వర్లు, రాంబాబు, గజ్జల వెంకటేశ్వర్లు, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, పోతగాని మాధవరావు, పోతగాని మురళి, బెందు లక్ష్మీప్రసాద్, షేక్ ఫిరోజ్, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## కరెంట్‌షాక్‌తో పాడిగేదెలు మృతి



**జనగామ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

జనగామ పట్టణంలోని మూలబాయి సమీపంలో జక్క ఉపేందర్ అనే రైతు పంట పొలంలో పాడిగేదె విద్యుత్‌షాక్‌తో మృతిచెందింది. అకాల వర్షం కారణంగా గాలిదుమారం లేవడంతో విద్యుత్ తీగ తెగి గేదెపై పడడంతోసుమారు లక్షరూపాయల విలువ చేసే పాడిగేదె మృతిచెందింది. బాధిత రైతు ఉపేందర్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తంచేశారు.

**-పాలకుర్తిలో..:**

కరెంటుషాక్‌తో పాడిగేదె మృతిచెందిన సంఘటన మండలంలోని వావిలాల గ్రామంలో ఆదివారం జరిగింది. బాధితుడు అనపర్తి వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం పాడిగేదె పొలంలో మేపుతుండగా ట్రాన్స్ ఫార్మర్ ఎర్త్ వైరుకు కరెంట్‌షాక్ రావడంతో ప్రమాదవశాత్తు మృతిచెందినట్లు తెలిపారు. పాడిగేదె మృతితో తనకు తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు వెంకన్న కోరారు.

## శుభాకార్యానికి వెళ్లోస్తుండగా ప్రమాదం ఒకరు మృతి



**పర్వతగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

ట్రాక్టర్, బైక్ ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో ఆదివారం జరిగింది. పర్వతగిరికి చెందిన బానోతు సుబ్బన్న అన్నారంలో ఓ ఫంక్షన్‌కు వెళ్లి వస్తుండగా ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ డీకొట్టింది. ఈ క్రమంలో ట్రాక్టర్ టైర్లు అతనిపై నుంచి వెళ్లడంతో స్పాట్ డెడ్ అయ్యాడు. మృతుడికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఈద్గా మజీద్ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని డాగ్ బంగ్లా మజీద్‌లో ఈద్గా మజీద్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమం ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానవక్త గౌసురహ్మాన్ మాట్లాడుతూ రంజాన్ మాసం ఒక్క విశిష్టత, ప్రాముఖ్యం, రంజాన్ ఉపవాసం వల్ల మనిషికి జరిగే మేలుపై అవగాహన కల్పించారు. మనదేశంలో కులమతాలన్నీ భిన్నత్వంలో ఏకత్వంగా కలిసిమెలిసి ఉంటున్నామని, భారతదేశం ఎన్నో రకాల పూలమొక్కలతో కలిసి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు అనూప్‌రావు, రాజేష్, అన్వేష్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కౌన్సిలర్లు జిందం లక్ష్మీనారాయణ,. మాడవేని నరేష్, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణరావు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, సీపీఐ నాయకులుచెన్న విశ్వనాథం, పేట భాస్కర్ నాయకులు సజ్జు రఫీ, ఫసియొద్దీన్, రహీం, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలి

కొత్తగూడెం, ఏప్రిల్ 30 - (ప్రభాతవార్త):

టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సోమవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ తెలిపారు. రామవరంలోని యూనియన్ కార్యాలయంలో ఆదివారం రాత్రి జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే వనమాల్లొని జెండా ఆవిష్కరణ చేస్తారని, యూనియన్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ నాయకఉలు పాలొనగని విజయవ ంతం చేయాలని కోరారు. మహ్మద్ సత్తార్‌పాషాలు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దె దింపడానికి మైనార్టీలు పూనుకోవాలి

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య**

**-జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సన్నాహక సమావేశం**



భద్రాచలంఅర్బన్, (ప్రభాతవార్త):

భద్రాచలం పట్టణంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ అధ్యక్షతన జిల్లా మండల పట్టణ మైనార్టీ కమిటీకి సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా భద్రాచలం శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనార్టీ జిల్లా, మండల, పట్టణ కమిటీలను ఉద్దేశించి నేడు దేశంలో, రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతున్నది, మన పదిహేను మంది ప్రధాన మంత్రుల ఖర్చు చేయలేనంత డబ్బును అప్పురూపంలో 100% దేశంలో మన రాష్ట్రంలో అప్పుల్లో మునిగిపోయేటట్లు చేసిన మోడీ, కేసీఆర్‌లను గద్దె దింపటానికి ముఖ్యంగా మైనార్టీలు పూనుకోవాలని, మొన్నటికి మొన్న మన రాష్ట్రానికి అమిత్షా వచ్చి ముస్లిం రిజర్వేషన్‌నే లేకుండా చేస్తా అన్నట్టువంటి మాటలు దాష్టికానికి ప్రతిబింబంలో కనిపిస్తున్నాయని, కాబట్టి వీటన్నిటి మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైన పోరాటం చేయడానికి మైనార్టీలు పటిష్టం కావాలని, మైనార్టీలు ముందు ముందు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేయాలని, గతంలో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మైనార్టీలకు 12% రిజర్వేషన్ కల్పిస్తామని భద్రాచలం ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి.కరీంపాషా, భద్రాచలం పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాబాజీ, పినపాక నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు బషీర్, బూర్గంపహాడ్ మండలం మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్ అలీ, ఉపాధ్యక్షులు నయూమ్, మణుగూరు మండల అధ్యక్షుడు లతీఫ్, అశ్వరావుపేట మండల అధ్యక్షుడు బాబా, ఇల్లందు పట్టణ మైనార్టీ అధ్యక్షుడు వసూద్, అహ్మద్, మోసిన్, సర్వర్, ఇక్బాల్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభకు తరలివెళ్ళిన కార్యకర్తలు

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా దళిత శక్తి ప్రోగ్రాం వ్యవస్థాపక అధ్యక్షుడు డా.విశారధన్‌మహారాజ్ చేపట్టిన 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభకు దుమ్ముగూడెం మండలం నుండి దళిత శక్తి ప్రోగ్రాం కార్యకర్తలకు భారీగా తరలి వెళ్ళారు. హైద్రాబాద్‌లోని ఎల్.బి.నగర్ స్టేడియం వద్ద జరగనున్న పాదయాత్ర ముగింపు సభకు దళిత శక్తి జెండాను ఊపి కార్యకర్తలు బయలుదేరారు. రాష్ట్రంలో దొరల పాలన పోయి బహుజనుల పాలన రావాలనే లక్ష్యంగా విశారధన్ మహారాజ్ ఈ పాదయాత్రను చేపట్టారని ఈ సందర్భంగా ఆ పార్టీ కో.ఆర్డినేటర్ చంటి మహారాజ్, క్రాంతి మహారాజ్, నర్సింహా, నాగరాజు, రమేష్, శ్రీనులు తెలిపారు.

## గోండ్వానా గర్జన మహాసభలను జయప్రదం చేయండి -జీఎస్‌పీ

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త):



భద్రాచలం సుందరయ్య నగర్ కాలనీలో ఆదివారం జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పాయం నారాయణ అధ్యక్షతన సమావేశంలో జీఎస్పీ రాష్ట్ర కన్వీనర్ సొందె వీరయ్య మాట్లాడుతూ.. 2023 డిసెంబర్ 24, 25, 26వ తేదీలలో భద్రాచలంలో గోండ్వానా మహాసభలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. 1996 పార్లమెంటు చట్టం గౌరవిస్తూ రాఊష ప్రభుత్వము జీవో నెంబర్ 45ను జారీ చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. భద్రాచలంలో జరిగే గోండ్వానా మమాసభలో అలనాటి రిటైర్డ్ ఐఏఎస్ బీడీ శర్మ, కే.బాలగోపాల్, మానవ హక్కుల వేదిక కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ బి.జనార్ధన్‌రావు, ఆలోచన విధానంపై చర్చించి తీర్మానాలు ప్రభుత్వానికి సమర్పిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ముక్తి జనార్ధన్‌రావు, పాయం సన్యాసి కోర్స ం కేశ్వరరావు, పూనెం కృష్ణ దొర, కొమరం భద్రమ్మ పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపై సీఎం కేసీఆర్ తొలి సంతకం పట్ల హర్షం

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త):

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం ఆరో అంతస్తులోని తన ఛాంబర్‌లో సీఎం కేసీఆర్ ఆసీనులవ్వగానే కీలక దస్త్రంపై కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపై కేసీఆర్ మొదటి సంతకం చేసి, ఆ ఉద్యోగుల్లో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం భద్రాచలం జూనియర్ కాలేజీలో కాంట్రాక్ట్ లెక్చరర్స్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం లెక్చరర్స్ అందరికీ స్వీట్ తినిపించి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రంథాలయ చైర్మన్ మామిడి పుల్లారావు, బిఆర్ఎస్‌వి భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జ్ బషీర్ జూనియర్ కాలేజ్ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 330వ ఆరాధన మహోత్సవం

**-అన్నసంతర్పణ నిర్వహించిన ఆలయ కమిటీ**

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో శ్రీ గోవిందమాంబా సమేత శ్రీ ముద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయములో స్థానిక మండల విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి 330వ ఆరాధనా మహోత్సవ కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ.. స్వామి వారు వైశాఖ శుద్ధ దశమి రోజున సజీవ సమాధి అయిన రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. కాలజ్ఞానాన్ని తెలియజేసిన కలియుగ దైవము శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. అందరికీ స్వామివారి కృపా కటాక్షాలు ఉంటాయని కమిటీ వారు అన్నారు. వచ్చిన భక్తులు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయల కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులైయ్యారు. ఈ క్రమంలో స్వామివారి భక్తులు కనసాని రామాచారి విమల దంపతులు స్వామివారికి వింధ్యా మరలు సమర్పించారు. వీరికి ఆలయ అర్చకులు కోటేశ్వరాచారి వారి కుటుంబం ఆయు రారోగ్యాలతో ఉండాలని, వేదమం త్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కనసాని కృష్ణమాచారి, విశ్వబ్రహ్మణ కమిటీ వీర భద్రా చారి, కందుకూరి శ్రీనివాసాచారి, డాక్టర్ లక్కోజు విష్ణువర్ధన్, యాలబాక వినోద్, గ్రామ విశ్వబ్రహ్మణులు, కుటుంబాలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీ యువత సన్మార్గంలో నడవాలి

**-మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలపై ప్రజాచైతన్య అవగాహన సదస్సు**

**-మారుమూల గొత్తికోయ గ్రామాలలో సదస్సులో పాల్గొన్న భద్రాచలం ఏఎస్పీ కొత్తగూడెం ఓఎస్డీ**



దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :

ఆదివాసీ యువత సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని మావోయిస్టులు పాల్పడుతున్న ప్రజావ్యతిరేక కార్యకలాపాలపై ఏజెన్సీల్లోని ఆదివాసీలు అవగాహన కలిగి ఉండాలని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, కొత్తగూడెం ఓఎస్డీ సాయిమనోహర్‌లు తెలిపారు. మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలపై దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామమైన ములకనాపల్లి గొత్తికోయగుంపులో దుమ్ముగూడెం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజాచైతన్య అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో భద్రాచలం ఏఎస్పీ, కొత్తగూడెం ఓఎస్డీ, సీఆర్‌పీఎఫ్ ఏ-141, బెటాలియన్ బీఎస్పీ రేవతిలు పాల్గొని గ్రామస్తులతో మాట్లాడుతూ .. గొత్తికోయ, గిరిజన అభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి మావోయిస్టులు నిర్వహించే కార్యక్రమాలు ఆటంకంగా ఉన్నాయని, మావోయిస్టులు, సంఘ విద్రోహక చర్యలకు పాల్పడుతూ అభివృద్ధిని కుంటుపడేలా చేస్తున్నారని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం పోలీసు శాఖ గొత్తికోయల, గిరిజనుల అభివృద్ధి కోసం పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని, ఆదివాసీ యువత సన్మార్గంలో నడిచేలా ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని వారు గ్రామస్తులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ యువతకు, ఆదివాసీ గొత్తికోయ యువతకు క్రీడాసామాగ్రిని పోలీసు ఉన్నతాధికారుల చేతులమీదుగా అందించారు. అనంతరం గొత్తికోయలతో కలిసి పోలీసు ఉన్నతాధికారులు, దుమ్ముగూడెం పోలీసు స్టేషన్ అధికారులు వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్, ఎస్సైలు రవికుమార్, కేశవ్, దుమ్ముగూడెం పోలీసు సిబ్బంది ఏ-141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల్లో స్ఫూర్తిని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించే కార్యక్రమమే మన్ కీ బాత్

### -బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి నెలా చివరి ఆదివారం రోజున మన్ కీ బాత్ పేరుతో రేడియోలో జరిపే సంభాషణల్లో ప్రజలకు స్ఫూర్తిని, ఆత్మస్థైర్యాన్ని అందించే అనేక అంశాల గురించి వివరిస్తున్నారని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని హంటర్ రోడ్‌లోని 109వ పోలింగ్ బూత్‌లోని రావు పద్మ స్వగృహం వద్ద బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి చారిత్రాత్మక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్‌ని జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మరియు నాయకులు విన్నారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ దేశ ప్రజల్లో అనేక మంది మౌనంగా అద్భుతమైన విజయాలు



సాధిస్తున్నారని, అంతర్జాతీయ స్థాయిలో దేశం తలెత్తుకుని గర్వంగా జీవించేలా చేస్తున్నారని ప్రధానమంత్రి మొత్తం ప్రపంచం దృష్టికి తన ప్రసంగాల ద్వారా తీసుకువస్తున్నారని, కష్టించి, అంకితభావంతో, ప్రతిభతో పనిచేసే లక్షలాది భారతీయుల గురించి ఆయన అనేక సందర్భాల్లో గుర్తుచేశారు. భారతదేశంలోనే కాదు, విదేశీ గడ్డపై కూడా తమ మాతృభాషను కాపాడుతూ, మన సంస్కృతిని పరిరక్షిస్తున్న అనేకమంది ప్రవాస భారతీయ కృషిని కూడా ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దొంతి దేవేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కందగట్ల సత్యనారాయణ, కడవెరు శ్రీనివాస్, నార్మెట్ట శ్రీనివాస్, మురళీ పాల్గొన్నారు.




## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

రాయపర్తి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



మే 3న మండలంలోని ఊకల్, బాలాజీతండా, కొండాపురం, గట్టికల్, పనికిష్‌తండా, జగన్నాధపల్లి, దుబ్బతండా, గ్రామాల ఎంపిటిసిలు పరిధిలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు మునావత్‌నరసింహానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని జగన్నాధపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం ఊకల్ ఆత్మీయ సమ్మేళన సభాస్థలాన్ని బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావులతో పాటు కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు చెవ్వు కాషినాథం, మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనంతుల కృష్ణరెడ్డి, సర్పంచ్ గుడెల్లి శ్రీలత, శ్రీనివాస్, కుంచారపు హరినాథ్, రైతు కోఆర్డినేటర్ బద్దం రంగారెడ్డి, మాజీ సర్పంచ్ యాకయ్య పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత ఆడబిడ్డల న్యాయ పోరాటానికి సంఘీభావంగా ఎన్ఎఫ్ఐడబ్ల్యూ

### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషన్ చరణ్‌సింగ్ రెజ్లర్లను లైంగిక వేధింపులు చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం హన్మకొండ జిల్లా కేంద్రంలో కాళోజి సెంటర్లో భారత జాతీయ మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ భారతదేశానికి ఎన్నో పథకాలు సాధించి పన్నె తెచ్చిన వనితలను భారత రెజ్లింగ్ అధ్యక్షుడు బ్రిజ్ భూషన్ లైంగిక వేధింపులు గురిచేయడం సిగ్గుచేటని అతనిని వెంటనే అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కోరపల్లి జ్యోతి కొట్టిపక రవి, పూర్ణచందర్, యాస్మిన్, మౌనిక, సంధ్య, కనకలక్ష్మి, స్రవమీల, రాజేశ్వరి, లావణ్య, విజయ, కర్ణ, హమీదా, సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నాంచారమ్మ జాతర ఏర్పాట్లు షురూ

వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:

వెంకటాపూర్ మండలంలోని రామానుజాపురం గ్రామపంచాయతీ పరిధిలో మే 5న జరిగే ఎరుకల నాంచారమ్మ జాతరకు తరలివచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆదివారం రామానుజాపురం సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి జాతర వరకు వెళ్లే రోడ్డును, వాహనాలు వెళ్లే విధంగా మరమ్మత్తు పనులు చేయించారు. జాతరకు నాలుగు రాష్ట్రాల ప్రజలు, కులస్తులతో పాటు జిల్లా వ్యాప్తంగా భక్తులు తరలిరానున్నారు. దీంతో భక్తులకు సౌకర్యాలు కల్పించే విధంగా అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పల్లకొండ భాస్కర్, కోశాధికారి పాలకుర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మం గారి ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న విశ్వ బ్రాహ్మణులు

### -ఘనంగా బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవం

గోవిందరావుపేట ప్రభాతవార్త:



మండలంలో నివసర గ్రామంలో శ్రీమాతా గోవిందమాంట సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవ పూజ కార్యక్రమాలు ఆదివారం స్థానిక పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ ముమ్మడి ఉపేంద్ర చారి ఆధ్వర్యంలో స్వామి వారికి గణాధిపతి పూజ, పుణ్యావాహచనం, పంచ బ్రహ్మ దేవతల ఆవాహనులతో వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి, మహావైభవోపేతంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ ఉపేంద్ర చారి మాట్లాడుతూ.. స్వామివారు జీవ సమాధి గావించి నేటికి 330 సంవత్సరములు జరిగినవి. ఒకానొక సంధి కాలంలో యోగి వేమన్న, గౌతమ బుద్ధుడు ఈ కోవకు చెందినవారే కడప జిల్లా బద్వేల్తాలూకా కంది మల్లయ్య పల్లె గ్రామములో స్వామివారి ఆరాధన మహోత్సవాలు ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ దశమిలో జరుగును. స్వామివారు మహిమాన్వితుడైన తపస్వి, గొప్ప జ్ఞాని, యోగి పుంగవులు, గొప్ప సంఘ సంస్కర్త, కులమత భేదాలు లేవంటూ తమ సాహిత్యంలో చూపిన సమతా మూర్తి, ఎలా అనగా తన ఆచరించిన విధానము చూపినట్లయితే, మహమ్మదీయ కులస్తుడు సిద్దప్పను తన జ్ఞాన పుత్రునిగా స్వీకరించి శిష్యరీకం నేర్పరు. గరిమిరెడ్డి అచ్చమాంబ రెడ్డి కులస్తురాలును చేరదీస్తూ జ్ఞాన బోధ వివరించి శిష్యురాలిగా అంగీకరించారు. బ్రాహ్మణ కులస్తుడు అన్నా జయను శిష్య బృందంలో చేర్చుకున్నారు. అగ్రకుల గర్వంతో ఉన్న పుష్పగిరి బ్రాహ్మణులను వేదోక్తంగా ఎదుర్కొని వేదం మీ సొత్తు కాదని, ఎవరైన పఠించవచ్చని తగు రీతిలో స్పందించి గర్వమణిచారు. పంచమున్నని బాధపడుతున్న హరిజన కుల కక్కయ్యను ప్రేమతో చేరదీసి పంచభూతాలు ఎవరి ఆధీనంలో ఉండవని అందరికీ సమానంగా గుణములు ఇస్తాయని, సమసమాజ స్థాపనకై తన సాహిత్యం ద్వారా నడుం బిగించిన సమతా మూర్తి శ్రీ బ్రహ్మేంద్రస్వామి వారేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మద్దినేని తేజరాజు, చల్ల ప్రసాద్, కంచర లక్ష్మీనారాయణ, సెగ్గోజు రవీంద్రచారి, వాటర్ ప్లాంట్ భాస్కర్‌చారి, సత్యనారాయణ చారి, తాటికొండ శ్రీనివాస్ చారి, గోపాలపురం శ్రీనివాస చారి, బ్రహ్మం, కూరకోటి లింగాచారి, వెంకట్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్‌ను వీక్షించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండం:



మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్‌ను హన్మకొండలోని వడ్డేపల్లిలో స్థానికులతో, కార్యకర్తలతో కలిసి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నిత్యం ప్రజలతో మమేకమై ఉండేందుకు ఈ మన్ కీ బాత్ ఒక వారధిలాగా ఉపయోగపడుతుంది. దేశంలోనే సామాన్యుల కష్టాలను, బాధలతో పాటు, దేశ నిర్మాణంలో అతి సామాన్యులు చేసిన కృషి గుర్తిస్తూ ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న కృషిని ప్రపంచం కొనియాడుతుంది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలతో నేరుగా మాట్లాడేందుకు చేపట్టిన మన్ కీ బాత్ ఆదివారం 100వ ఎపిసోడ్ సందర్భంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగింది. ఈ విశిష్ట 100వ ఎపిసోడ్‌లో ఐక్యరాజ్య సమితి అధికారిని కూడా పాల్గొనడంతో మన్ కీ బాత్ ప్రపంచంలో దేశ ప్రతిష్ట పెరుగుదలకు ఇదొక నిదర్శనం. పద్మ భూషన్, పద్మ శ్రీ అవార్డులు ప్రధానం చెయ్యడంలో కూడా సమాజంలో అట్టడుగు ప్రజలను గుర్తించడంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, చిత్తశుద్ధిని చూపింది అని అన్నారు.

## విద్యుత్ శాఖమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ఉత్తర విద్యుత్ పంపిణీ కంపనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ చైర్మన్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

నూతన సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యుత్‌శాఖా మంత్రి జగదీష్‌రెడ్డికి ఉత్తర విద్యుత్ పంపిణి కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమేని గోపాల్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు.




# అట్టహాసంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**ఆదివారం అంకురార్పణ**

**నల్లబెల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం దేవాలయ అధ్యాయనోత్సవంలో భాగంగా ప్రతిష్టాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్రహ్మోత్సవాల అంకురార్పణ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంబమైంది. దేవాలయ శాశ్వత దాతలు, రాజపోషకులు కొండా లక్ష్మణ స్వామి, భాస్కరస్వామి, కృష్ణస్వామి, కీర్తిశేషులు బానుస్వామి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవంలో భాగంగా ఆది వారం వేకువ జామునుండే దేవాలయ సంప్రోక్షణ తోరణబందం, గణపతి హోమం, గణపతిపూజ, విశ్వక్సేన పూజ సీతారా మచంద్రస్వామి లక్ష్మణాంజనేయస్వాములతో సహా మూలవిరాట్‌లకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు మూలవిరాట్ దాతలు నీల శ్రీనివాస్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించినట్లు వారు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ద్వజస్థంబానికి ద్వజారోహణం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు మాట్లాడుతూ సోమవారం ప్రచండ కళశపూజ,



స్వామివారి కళ్యాణోత్సవం, కుంకుమపూజ, అభిషేకం, నవగ్రహ పూజ, స్వామివారి మండపారాధాన నిర్వహించి మండల కేంద్రంలోని పురవీదులలో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం శోభయాత్రలో భాగంగా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## అనార్యోగంతో బాధపడుతున్న బాదితున్ని పరామర్శించిన సర్పంచ్



**నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

గురిజాల గ్రామానికి చెందిన ముదురు రాజు(దాస్) ఇటీవల అనారోగ్యంతో హన్మకొండ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సర్పంచ్ గొడిశాల మమత సదానందం గౌడ్ పరామర్శించి,రాజు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి తెలియజేసి,హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించి,ఆసుపత్రి డైరెక్టర్‌తో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించడం జరిగింది.ఆరోగ్య అవసర కోసం కావలసిన ఖర్చులకు ప్రభుత్వం తరపున 5 లక్షల రూపాయల ఎల్ఓసి వారి కుటుంబ సభ్యులకు కిరణ్(బావమరిదికి) అందించడం జరిగింది.దీనికి సహకరించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి గురిజాల సర్పంచ్ గొడిశాల మమత-సదానందం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు యెడ రమేష్, వీరేష్ పాల్గొన్నారు.

## ఈఎస్ఐ కార్మికులకు మెడికల్ క్యాంపు

**నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మేడే సందర్భంగా పవన్ నర్సింగ్ హోమ్‌లో మేడేను పురష్కరించుకొని ప్రముఖ వైద్యులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఈఎస్ఐ కార్మికులకు మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈఎస్ఐ కార్మికులు వైద్యం అందుబాటులో ఉండాలని నర్సంపేట పట్టణంలో ఈఎస్ఐ పాయింటును తీసుకురావడం కార్మికులకు అందరికీ శభ పరిణామం అని నర్సంపేట పట్టణంలో ఉన్న పీఎఫ్ కార్మికులందరూ ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం ఆలోచించే ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కార్మికులకి ఏలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తిన వారికి వైద్యం అందించడం పట్ల అండగా ఉంటున్న డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి లక్ష్మినారాయణ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మాదాసీ నర్సింగరావు, నాయకులు గడ్డం సమ్మయ్యన, బొచ్చు భాస్కర్, అల్వాల రాజు, గజ్జల మహేందర్ యాకమ్మ, ఇసంపల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివాంజనేయస్వామి ఆలయంలో హుండి లెక్కింపు

**నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణం శివాంజనేయస్వామి ఆలయంలో హుండి లెక్కింపులో దేవాలయ కమిటీ నల్ల మనోహర్‌రెడ్డి, ఎర్ర జగనోమ్మన్‌రెడ్డి, కోదాటి వీరస్వామి, గిరగాని సాంబయ్య, కొయ్యడి సంపత్, పొదిల రామచందర్, పుల్లూరి స్వామిగౌడ్, ఆకుల ప్రభాకర్, గిరిధర్ కమిటీతో పాటు హనుమాన్ భక్తులు, మాజీ కౌన్సిలర్లు మండల శ్రీనివాస్, రాజన్న, సంపత్ వేణు భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎంపీపీ జాటోతు రమేష్ నాయక్



**నెక్కొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

నెక్కొండ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన దోనికి వెన్నెల దేవి-కుమార్ గార్ల గారాల పట్టి శ్రీవిక్ష మొదటి పుట్టిన రోజు వేడుకకు హాజరై చిన్నారిని ఎంపిపి జాటోతు రమేష్ నాయక్ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, నర్సంపేట బార్ అసోషియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ దొనికేన సారంగపాణి, ఉప సర్పంచ్ వీరభద్రం, రావుల భాస్కర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, బొమ్మెర యాలాద్రి, దోనికే రవి, కత్తుల సదానందం, రేగుల అశోక్, బట్టు రమేష్, చిపతి రమేష్, మాతంగి రాజు తదితరులు పాల్గొన్నారు.

## దొంతి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్**



**చెన్నారావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో దొంతి మాధవరెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఉప్పరపల్లి రహదారి చెంతనే నూతన పార్టీ కార్యాలయాన్ని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాల్‌నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ఎలాంటి విభేదాలు ఉన్నా పక్కనపెట్టి పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు. శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్నందున కార్యకర్తలందరు సైనికుల్లా పనిచేయాలన్నారు. ప్రజలు ఎల్లప్పుడు కాంగ్రెస్ పార్టీకి వెన్నంటే ఉంటారన్నారు. అలాంటి అవకాశాన్ని అందిపుచ్చుకొని దొంతిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకొని అసెంబ్లీకి పంపించుకోవాలన్నారు. అలాగే ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇప్పటి నుండి గ్రామ స్థాయిలో పార్టీ భలోపేతానికి దృష్టి పెడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి మొగిళివెంకటరెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, ఖానాపురం మండల అధ్యక్షుడు హరిబాబు, వర్కింగ్ ప్రసిడెంట్‌లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు పల్లాటి నరేష్, వీరన్ననాయక్, విజేందర్, అమిరొద్దిన్, బండి హరీష్, పూస వెంకటరెడ్డి, పూస సుదర్శన్ పటేల్, రాజేందర్, అశోక్ రాములు, నారాయణరెడ్డి, వీరయ్య, హంస వీరేంద్రనాద్, జైపాల్‌రెడ్డి, లక్క రాజు పాల్గొన్నారు.

## ఘనంగా కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు

**నల్లబెల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు ఆదివారం మండలంలోని రుద్రగూడెం గ్రామంలో ఘనంగా జరిగాయి. ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్ శ్రీలత దంపతుల స్వగృహంలో వాసవిమాత జయంతి వేడుకలు జరిగాయి. వైశ్యుల కుల దేవత, మహాశక్తి స్వరూపిని వాసవిమాతకు వేదపండితులు అవదానుల సీతారామశాస్త్రీ ముందుగా గణపతి పూజ, వాసవి అష్టోత్తర శతనామావాళి, ఆమె జీవిత చరిత్రను వినిపించడంతో పాటు పాటు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టి మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పురం భద్రీనాద్, పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్, సభ్యులు నీల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శివనాత్రి శ్రీనివాస్, పురం సతీష్, మురికి మనోహర్, రవీందర్, పుల్లూరి శివప్రసాద్, రామిని సంతోష్, గంగిశెట్టి నాగభూషన్, బచ్చు కిరణ్‌కుమార్, విజయలక్ష్మి, రమాదేవి, మౌనిక, కళావతి, శ్రీలత, ఉష, రాజకుమారి, వాసవి తదితరులు పాల్గొన్నారు.

## బాల్యం మళ్లీవస్తే బాగుంటుంది..!

**నల్లబెల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



వారు ఆడుకున్న ఆటలు... పాడుకున్న పాటలు చిన్ననాటి సంఘటనలు గుర్తు చేసుకుంటూ బాల్యం మళ్లి వస్తే బాగుంటుందని పూర్వ విద్యార్థులు చేసుకున్న సంబరాలు అంబరాన్ని అంటాయి. స్థానిక మండల కేంద్రంలోని రైతు వేదికలో 2003-04 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పదో తరగతి విద్యార్థులు ఆప్యాయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆత్మీయ పలకరింపుతో పాటు ఏయే రంగాల్లో ఉన్నారో తెలియజేసుకున్నారు. అనంతరం నాడు విద్యనేర్పిన గురువులను స్మరించుకుంటూ ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. బాల్యంలో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకుంటూ సంతోషం వ్యక్తం చేయడంతో పాటు విద్యార్థులు కన్నీటి పర్యాంతమయ్యారు. ఈ సంఘటనలు చూసిన ఉపాధ్యాయులు నాటి విద్యార్థులకు సర్దిచెప్పడంతో పాటు వారితో మమేకమై ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాకుబ్‌రెడ్డి, అర్జున్‌సాగర్, చంద్రమౌళి, రాజ్‌కుమార్, భద్రినాథ్, సంధ్యారాణి, జ్యోతి, నజీమాతో పాటు పూర్వ విద్యార్థులు మేకల మోహన్, మంద రాజు, గంగిశెట్టి నాగేందర్, కల్లెపెల్లి రఘువరణ్, సామల వీరన్న, గుమ్మడి వేణు, సురేష్, కీరవాణి, స్వప్న, మమత, దాదాపు మిగతా వంద మంది విద్యార్థులు నాటి పేరెంట్స్ కమిటీ అద్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో భారీగా చేరికలు

**నెక్కొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



మండలంలోని పెద్దకొర్పోలు గ్రామంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దయ్యాల చేరాలు, దయ్యాల వెంకన్న, అన్న రవీందర్, టికే.రాజు, అమ్మ రాజు, సుమారు 50 కుటుంబాలకు పైగా బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్, కక్కెర్ల నాగయ్య, సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, అంబాల రాంగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏలో ఏం జరుగుతోంది ..?

-ఈ ఇసుకాసురుల వ్యవహారం ఇక్కడెందుకు
-ఆశ్రమ స్కూల్‌లలో అభివృద్ధి పనుల నిధుల దుర్వినియోగం
-బయట వ్యక్తులు, ఆఫీసు అధికారులతో కుమ్మక్కేమిటి ...?
-పీవోకు తెలియకుండా గూడుపుఠానీ పనులు
-ముదిరిపాకాన పడిన ముగ్గురి పెద్దసార్ల తతంగ వ్యవహారం
-మరోసారి రంగ ప్రవేశానికి ఏసీబీ అధికారులు
-ఆ ముగ్గురి అధికారులపైనే ఇంటెలిజెన్స్ ఆరా ..



**తాడ్వాయి, ప్రభాతవార్త :**
ఆదివాసీల అభివృద్ధి కోసం నెలకొల్పిన ఐటిడిఏలో ఏం జరుగుతోంది ..? అని ఇంటెలిజెన్స్ నిఘా విభాగం అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. విశ్వాసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం రెండు రోజుల క్రితం ఇద్దర సివిల్ దుస్తుల్లో ఐటిడిఏ ఆఫీసును సందర్శించినట్లు తెలిసింది. పలు క్యాబిన్‌లలోకి వెళ్ళి పలు విషయాలను అటెండర్‌లను కౌంటర్‌లలో ఉండి పనులు చేస్తున్న ఉద్యోగులను అడిగినట్లు సమాచారం. ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన ఓ పెద్ద సారూ .. మరొకరు ఏసీబీ విభాగానికి చెందిన అధికారి వచ్చి వెళ్ళినట్లు తెలిసింది. ఒక క్యాబిన్‌లో అడుగుతుండగా విషయం పై అంతస్తులో ఉన్న విద్యావిభాగం పనిచేస్తున్న పెద్దాయనకు చెవిలో పడినట్లు, దీంతో ఆయన మిగతా ఇద్దరు కార్యాలయ నిర్వహణ చేస్తున్న, మరో పెద్దాయనకు ఫోన్ ద్వారా చెప్పినట్లు, దీంతో అప్రమత్తం చేసినట్లు సమాచారం. ఇదంతా గుస గుస వ్యవహారంగా మారడంతో కొంత సమయంలో నడిచినట్లు తెలిసింది. ఆ రోజంతా ఆఫీసులో నిశబ్ధవాతావరణం నెలకొందని కార్యాలయంలో పనిచేస్తున్న క్రింది స్థాయి అధికారులు, సిబ్బంది అనుకోవడం బయటకు పొక్కింది. అసలు ఐటిడిఏలో ఏం జరుగుతోంది. పీవో దృష్టి ఎందుకు పెట్టడం లేదు. పీవోకు తెలియకుండా గుట్టుగా ఆ ముగ్గురు అదికారులకే వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. అడ్డదారుల్లో పనులు చేస్తూ బయట వ్యక్తులతో చేయించడం ఆ విషయాన్ని గుట్టుగా ఉంచడం వంటి ఉదంతం జరుగుతుందనే విమర్శలు వస్తున్నాయి.

**-ఆ ముగ్గురు అధికారులు ఎవరో ...?**

వ్యవహారాన్ని నడిపించేది ఆ ముగ్గురు అధికారులు ఎవ్వరో అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఏసీబీ అధికారుల టీం ఐటిడిఏకు వచ్చింది. ఆ ముగ్గురు అధికారుల కోసమే, కానీ అనుకోకుండా చిన్న తిమింగలాలు పట్టుపడ్డాయి. కానీ ఇంజనీరింగ్ విభాగంలో పెద్ద మనిషి నిర్వహణపై ఏసీబీ అధికారులకు అవినీతి చిట్టా చేతికి చిక్కినట్లు సమాచారం. జిల్లా పెద్ద క్యాడర్‌తో పరిచయాలు ఉండి ఇంజనీరింగ్ పనుల్లో కోట్ల నిధులను పర్సంటేజీల రూపంలో దండుకోవడం జరుగుతుందని ఆరోపణలు వస్తున్నాయి. పనులు చేసిన కాంట్రాక్టర్‌లు ఆఫీసుకు వెళితే కలవద్దని చెప్పడం, లేకుంటే ఫోన్ చేస్తే లిఫ్ట్ చెయొద్దు. ఇదంతా అందికి తెలిసిన విషయమే. మిగతా ఇద్దరిని ఎవరన్నది తెలుసుకుని పట్టుకోవాలనే దిశగా రెండు విభాగాలకుచెందిన ఉన్నతాధికారులు ఐటిడిఏను సందర్శించి ఉంటారని బయటకు తెలుస్తుంది. ఆ ఇద్దరు ఎవరో తెలుస్తుందని అన్నారు.

**-గుట్టు రట్టు అవుతుందా ..?**

అణచివేతకు గురవుతున్న కిందిస్థాయి గతంలోనే ఏసీబీకి ఆ ముగ్గురు చిక్కలేదు. అనంతరం నెలరోజుల పాటు విద్యావిభాగం అధికారి 20 రోజుల పాటు కార్యాలయ నిర్వహణ సెలవుపెట్టి వెళ్ళినట్లు, ఈ విషం బయటకు తెలియకుండా మూసివేశారు. ఈ సారి అయినా వీళ్ళ గుట్ట రట్టవుతుందా .. వీళ్ళ అవినీతి దందా బయట పడకుండా కింది స్థాయి అధికారులు, సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి నోర్లు మూపిస్తున్నారు. బయటకు చెపితే మీ నైకర్లు పోతాయని బెదిరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి ఈ సారి మాత్రం తప్పించుకోలేరని తెలుస్తుంది. ఆశ్రమ స్కూల్‌లలో అక్రమ డిప్యూటేషన్‌లు ఏడాది కాలం పాటు నడిపించారు. ఇప్పటికే నడుస్తునే ఉన్నాయి ఏమి తెలియనటి టీచర్జ్‌లను డిప్యూటీ వార్డెన్‌లను పంపించడం జరుగుతుంది. అండిగినంత దండుకొని ఆర్డర్‌లు ఇవ్వడం చేస్తున్నారు. ఈ విషయం కాస్తా బయట పడడంతో గిరిజన కమిషనర్ దృష్టికి వెళ్ళింది. నెల రోజుల క్రితం అక్రమ డిప్యూటేషణ్‌లను వెనక్కి తీసుకుని అదే స్థానంలో ఉపాధ్యాయులను నడిపిస్తన్నారు.




## ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం

**క్వాలిటీ లేని కంకర, ఇసుక, సిమెంట్**
**ప్రభుత్వ పనుల్లో వినియోగిస్తున్న కాంట్రాక్టర్లు**
**నియంత్రించాల్సిన అధాకారులు పట్టించుకోని వైనం**
**పర్సేంటేజీలకే పరిమితమవుతున్న ఇంజనీరింగ్ అధికారులు**

**ములుగు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పనుల్లో కొ ంతమంది కాంట్రాక్టర్ల తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిసు_నా న్నరు. పనుల నాణ్యతలో తమ లాభాపేక్షే ధ్యేయంగా పనులు నిర్వర్తిసు_న్నారు. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఎస్టిమేషన్ ప్రకారం నిబంధనల మేరకు పనులు నాణ్యతా యుతంగా చేయాల్సి ఉండగా అవేమి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టరు ్ల ఇచ్చే పర్సంటేజీలకు కక్కుర్తి పడిన కొంత మంది ఇంజనీరింగ్ అధికారులు క్వాలిటిని పట్టించుకోవడం లేదు. వీటిని నియంత్రించాల్సి న ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు సైతం వారికి పర్సే ంటేజ్ ముడితే పట్టించుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. అయితే కొన్ని శాఖల్లో చేపట్టే పనుల్లో కొంత మంది కాంట్రాక్టర్లు నిబంధనలు పాటిస్తున్నప్పటికీ, మెజారిటీ కాంట్రాక్టర్లు అవేమి పట్టకుండా పనులు చేపడుతూ ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసు_న్నారు. చేపట్టిన పనులు నిర్ధేశిత కాలం వరకు ఉండాల్సిం ది పోయి కొద్ది రోజులకే శిధిలావస్థ కు చేరుతున్నాయి. ప్రధానంగా పీ ఆర్, ఆర్ అండ్ బి శాఖల్లో చేపట్టే పనుల్లో ఇలాంటి పరిస్థితి నెలకొంది. కంకర వినియోగంలో ప్రభుత్వం కేటాయించిన క్వారీలో కంకర కొనుగోలు చేయాల్సి ఉండగా కొంత మంది కాంట్రాక్టర్లు స్థానికంగా లభించే క్వాలిటీ లేని కంకర వాడుతున్నారు. అలాగే గోదావరి ఇసుకను వాడాల్సి ఉండగా స్థానికంగా లభించే ఇసుకను వాడుతూ నాణ్యతాప్రమాణాలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే ఎస్టిమేషన్ పనుల్లో కాంట్రాక్టర్ వినియోగించాల్సి న సిమెంట్ గ్రేడు, కంపెనీ పేరును పేరొ ్కంటుండగా ఏదీ తక్కువ రేటు ఉన్న సిమెంట్‌ను వాడుతున్నారు. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టరు పనులు చేసే సమయంలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. పనులు చేపట్టే సమయంలో అప్రమత్తంగా ఉంటూ పనులు నిబంధనలమేరకు చేసేలా చూడాల్సి ఉండగా అధికారులు కాంట్రాక్టర్ ఇచ్చే పర్సే ంటేజలకు తలొగ్గుతున్నారనే ఆరోపణలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ పనులను పర్యవేక్షిస్తూ, పనులు నాణ్యతాయుతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కార్మికులను మోసం చేస్తున్న జెఏసీ నాయకులు

**మంగపేట ఏప్రిల్30, ప్రభాతవార్త**



బిల్ట్ కార్మికుల నిర్ణయం మేరకు ఒక్క రోజు దీక్ష చేస్తున్న సమయంలో బిల్ట్ జెఏసీ నాయకులు మేము రేపటి నుండి కార్యాచరణ చేస్తామని కార్మికులకు తెలిపారు. అయినా 5రోజులు దాటినా నేటికీ ఎటువంటి కార్యాచరణ లేదని ఓర్టులో కేసు అని చెప్పి కాలయాన చేసుకుంటూ కార్మికులను తప్పుత్రోవ పట్టిస్తున్నారని కార్మికుల జెఏసీ నాయకులు నిలదీస్తే లెటర్ మార్చి పీఎఫ్ జూన్2022 వరకు 16.59కోట్లు పెండింగ్ ఉందని చూపంచడం జరిగిందని గ్రాడ్యుటీ రూపాయలు 15,52కోట్లు చూపించారు. కార్మికులు గొడవ చేస్తే జీతాలు, బోనస్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ రిమేనింగ్ సర్వీస్ ఫుల్ ఫైనల్ సెటిల్‌మెంట్ చేయాలని లెటర్‌లో చూపించారు జీతాలు ఎంత రావాలని డబ్బుల క్లారిటీ ఇవ్వకుండా కార్మికులను తప్పుత్రోవ పట్టిస్తున్నారని విమర్శించారు కార్మికులు జెఏసీ నాయకులను నిలదీస్తే ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని కార్మికులు పేర్కొన్నారు. కార్మికులు ఎన్‌సీఎల్‌టీకి 122.94కోట్లు క్లెయిమ్ చేయగా 78.92కోట్లు అడ్మిట్ చేసుకున్నారు. ఔట్ స్టాండింగ్ కార్మికులకు 9కోట్లు అంటే జెఏసి నాయకులు కార్మికులకు అందరికీ అదే అమౌంట్ అని చెప్పారు. ఈసమావేశంలో ఏపిఆర్ ఆదర్శా వర్కర్స్ యూనియన్ కే.వెంకటాచారి, జి.విజయారావు, పల్లి భాస్కర్‌రావు, బి నర్సయ్య, సీనియర్ నాయకులు జీ యాదగిరి, లింగంపల్లి శ్రీనివాసరావు, ఇండ్ల కాంతయ్య పాల్గొన్నారు.

## మోడీ 100వ మన్ కీ బాత్ కార్యక్రమం

**నియోజకవర్గంలో 110 బూత్‌ల్లో ప్రసారం**
**మన్ కీ బాత్ కార్యక్రమం ప్రజలతో మమేకం**
**రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు క్రిష్ణవేణి నాయక్**
**బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి**



**ములుగు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**
మన్ కీ బాత్ కార్యక్రమంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రజలతో మమేకమవుతున్నారని ములుగు బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 100వ మన్ కీ బాత్ కార్యక్రమం ములుగు నియోజకవర్గంలో 110 పోలింగ్ బూత్‌లలో ప్రత్యక్ష ప్రసారం జరుగగా ప్రజలు వీక్షించారు. ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు వద్ద పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రజలతో కలిసి భాస్కర్ రెడ్డితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీర కృష్ణవేణి నాయక్, నియోజకవర్గ కనీ ్వనర్ సిరికొండ బలరాం, బిజెపి జిల్లా నాయకులు పోరిక ఉత్తమ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, జిల్లా అధికార ప్రతినిధి దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణారావు, చింతలపూడి చినకొండా రెడ్డి, ములుగు మండల బిజెపి అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతిరెడ్డి రాకేష్ రెడ్డి, సీనియర్ నాయకులు అన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి, గాదం కుమార్, జక్కుల కుమార్, వైదుగుల తిరుపతి రెడ్డి తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర క్రిష్ణవేణి నాయక్ మాట్లాడుతూ నిత్యం దేశ ప్రజలతో ప్రధాన మంత్రి మాట్లాడుతూ వారిని చైతన్య పరుస్తున్నారని ఆమె తెలిపారు.

## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు



**ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఈ శ్రీ వాసవిమాత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందదర్భంగా వాసమి మాతను ప్రత్యేకంగా అలంకరించి అర్చకులు ఎల్లప్రగడ రాధాకృష్ణ శర్మ అమ్మవారికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమ అర్చనలు మరియు వాసవి మాత అస్టోత్తర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏటూర్‌నాగారం, క న్నాయిగూడెం మండలాల్లోని ఆర్యవైశ్య మహిళామనులు వాసవిమాతకు వడి బియ్యం సమర్పించి మంగళహారతులిచ్చారు. పారాయణాలు నిర్వహించారు. రాత్రి 7 . గంటలకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గంజి రమేష్, కోశాధికారి గుంత రమేష్,, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు బొల్సాని గౌరిశంకర్, నూకా ప్రభాకర్, బచ్చు సత్యనారాయణ, యలగందుల మాధవ్, యాంసాని వెంకట రాజన్, గంజి స్వామి, శిరపురపు అశోక్, చంద్రశేఖర్, మడుగూరి ప్రసాద్, పురుషోత్తం, మాదారపు శివప్రసాద్, గంజి దుర్గేశ్వర్, సాంబశివరావు, గందె శివ శంకర్, పల్లెర్ల భిక్షపతి, ఉప్పల సాంబయ్య, బచ్చు అరుణ, గుంత సాధన, బొల్సాని కవిత, బచ్చు స్వాతి, గంజి నాగరత్నం, యలగందులు స్వరూప, వాణి,ఉప్పల కవిత, మమిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# అంగరంగ వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ

జఫర్‌గడ్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని వడ్డెగూడెం గ్రామంలో పురాతన దేవాలయంలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రతీ ఇంటిలో మామిడి తోరణాలతో ఇల్లును అలంకరించుకుని గ్రామస్తులు వారి ఆడబిడ్డలను పిలిపించుకుని పండుగవాతావరణం నెలకొల్పారు. యంత్ర ప్రతిష్ఠ, స్వామివారికి బీజాక్షర సంపుటి, పూర్ణాహుతి, దిష్టికుంబాలు, కుంభాభిషేకాలు నిర్వహించిన అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో వేదపండితులు ప్రకాశం శర్మ, రమేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన



పాలకుర్తి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : మండలంలోని చెన్నూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ముందు దళితబంధు అమలు విషయంలో నిర్లక్ష్య వైఖరి విడనాడాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. మే 2వ తేదీన మండలకేంద్రంలో నిరాహార దీక్ష కొనసాగుతుందని, అన్ని గ్రామాల నుంచి ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎడవెల్లి సోమశేఖర్, చెరుపల్లి యాదగిరి, జలగం నరేష్, బన్నెపాక సోమన్న, ఐలయ్య, బాబు, ఎల్లయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

జఫర్‌గడ్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



పాఠశాల అభివృద్ధికోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఊరు మనబడితో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని కూనూరు గ్రామంలో జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో 32లక్షలతో మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల 36లక్షలతో పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాల మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులను విడుదల చేస్తుందన్నారు. కార్పోరేట్‌స్థాయిలో విద్యనందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గణేష్‌రెడ్డి, షరీఫ్, ఎంపీటీసీ సంధ్య, ఎస్ఎంసీ చైర్మన్ ఎల్లాచారి, గ్రామశాఖ అధ్యక్షులు అశోక్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కొడకండ్ల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని బారస పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల యువజన సోషల్‌మీడియా విభాగాల సమావేశంలో మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్ మండల సోషల్‌మీడియా అధ్యక్షులు పస్నూటి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు తరువాత సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి పార్టీ యువజన, సోషల్‌మీడియా విభాగాల నాయకులు విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. మంత్రి దయాకర్‌రావు నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, అలాగే పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలన్నారు. వచ్చేనెల 2వ తేదీన పాలకుర్తి నియోజకవర్గ కేంద్రం బషారత్ గార్డెన్‌లో బారస పార్టీ యువజన సోషల్‌మీడియా విభాగాల నియోజకవర్గస్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో తీగల సందీప్, రాజు, హరీష్, యాకన్న, సతీష్, ఉపేందర్, మల్లేశ్, వెంకటేశ్, శ్యాం, మహేష్, సోమన్న, సాయి, మధు, రమేష్, ఉదయ్ పాల్గొన్నారు.

## జనగామలో శ్రీశ్రీ జయంతి వేడుకలు



జనగామ కల్చరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : జనగామ జిల్లాకేంద్రంలో శ్రీశ్రీ కళావేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ జయంతి వేడుకలు అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళావేదిక రాష్ట్ర కార్యదర్శి జిల్లాఅధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జయంతి వేడుకల్లో శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కవులు మాట్లాడుతూ నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటొతానంటూ శ్రీశ్రీ మహాప్రస్థానం ద్వారా ప్రజలను మేల్కొలిపిన గొప్ప అభ్యుదయ కవి శ్రీశ్రీ అని కొనియాడారు. కార్యక్రమంలో కవులు జి.కృష్ణ, పెల్లోజు సోమేశ్వరచారి, అయిలా సోమనర్సింహచారి, పొట్టబత్తిని భాస్కర్, రాగల్ల ఉపేందర్, పైస రాజశేఖర్, పాలమాకుల శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

## చింతల యాదగిరికి ఎమ్మెల్యే టిక్కెట్టు ఇవ్వాలి



స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : బేడ బుడగజంగాల రాష్ట్రఅధ్యక్షుడు వరంగల్ మాజీ కార్పోరేటర్ చింతల యాదగిరికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని బేడ బుడగజంగాల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షురాలు పొసర్లపూడి లక్ష్మీ కోరారు. ఆదివారం డివిజన్‌కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలో 6.50లక్షల బుడగజంగాల కులానికి చెందిన వారు ఉన్నారని, తమకు ఎస్సీకోటాలో చట్టసభల్లో అవకాశం కల్పించాలన్నారు. చింతల యాదగిరి గతంలో కార్పోరేటర్‌గా ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, రాష్ట్ర అధ్యక్షునిగా తమ కులానికి ఎనలేని సేవ చేశారని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ స్పందించి రాబోయే ఎన్నికల్లో రాజకీయ అనుభవం కలిగిన యాదగిరికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని లక్ష్మీ డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్‌జిల్లా ఉపాధ్యక్షుడు మోటం నాగార్జున, కమిటీ అధ్యక్షుడు కోశాధికారి కళ్లెం ప్రసాద్, కులపెద్ద లక్ష్మీనర్సింహ, నాయకులు మోటం బాలకృష్ణ, పొసర్లపూడి నాగరాజు, వెంకటేష్, జగదీష్, జీవన్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి జూనియర్ పంచాయతీకార్యదర్శుల వినతిపత్రం

పాలకుర్తి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఉన్నటువంటి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని సంఘం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు యుగేందర్, మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంబేద్కర్ పేరుతో సచివాలయం ప్రారంభోత్సవం చేసిందని గ్రామాలలో పనిచేసే జూనియర్‌పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగులను క్రమబద్ధీకరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్, శ్రీకాంత్, మహేష్, ప్రియాంక, వెంకటేశ్, గోపాల్‌దాస్, రమ్య, శిరీష, మహేందర్, సాంబరాజు, శ్రీకాంత్, రాజు, పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి 330వ ఆరాధన మహోత్సవం



పాలకుర్తి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని ఓంకారేశ్వర స్వామి దేవాలయంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం శ్రీ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 330వ ఆరాధన మహోత్సవం మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. బ్రహ్మం గారికి అభిషేకం, పూజా కార్యక్రమం ఆలయ అర్చకులు గంగు రఘుశర్మ ఆధ్వర్యంలో చేశారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ వి.రామచంద్రయ్యశర్మ, ఈవో లక్ష్మీప్రసన్న, వెంకటయ్య, సంఘం నాయకులు యాకస్వామి, రాజేంద్రచారి, శ్రీపాద ఉప్పలచారి, వెంకటచారి, శ్రీరాములు, దామోదర్, వెంకటేశ్వర్లు, పెండోట రవీంద్రచారి, సోమరత్నం, వెంకటేశ్వర్లు, శ్రీపాద సోమేశ్వరాచారి, లక్ష్మన్న, నాగరాజు, విజయ్, అజయ్ పాల్గొన్నారు.

## రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేసిన రైతులు



పాలకుర్తి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : మండలంలోని గూడూరు గ్రామంలో రైతులు కష్టపడి పండించిన వడ్లు కొనుగోలు కేంద్రంలో అమ్మడానికి వెళ్లితే 40కేజీల బస్తాకు తాలుపేరుతో రెండుకి లోలు, మట్టిపేరుతో కిలో వడ్లను తూకం కట్‌చేస్తు మాశ్చర్ విషయంలో కూడా తక్కువ ఉందని రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు ఆదివారం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఐకేపీ సెంటర్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి డిమాండ్‌చేశారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తు ఆహ్వానం

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : వరంగల్ ఉమ్మడి జిల్లాలోగల డిగ్రీ పూర్తిచేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ద్వారా ఐదు నెలలపాటు వివిధ ఉద్యోగాలకు నిర్వహించే పోటీ పరీక్షలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని టీఎస్ ఎస్సీస్టడీ సర్కిల్ డైరెక్టర్ ఆచార్య ఎం.ఎర్రగట్టుస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. హన్మకొండలో గల షెడ్యూల్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 28నుంచి మే 14వరకు వెబ్‌సైట్‌నందు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థుల వార్షిక ఆదాయం 3లక్షల వరకు ఉన్నటువంటి వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారికి మే 21న తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారిచే యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సుబేదారి హన్మకొండలో ఉదయం 11గంటల నుంచి ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహించడుతుందని, ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు జూన్ 1నుంచి 31వరకు ఆర్‌టీసీ కాలనీ వడ్డేపల్లి, హన్మకొండ నందుగల స్టడీ సర్కిల్‌లో తరగతులు నిర్వహించబడుతాయన్నారు. శిక్షణ పొందిన వారు అనర్హులు అని, పూర్తివివరాలకు వెబ్‌సైట్‌లో చూడాలని తెలిపారు.

# దేశ ప్రధాని మన్‌కీ బాత్ ప్రపంచం దేశాలకు ఆదర్శం

## వంద బాగాలు పూర్తి చేసుకున్న మనకి బాత్ కార్యక్రమం
## దేశవ్యాప్తంగా ఆదరణ పొందింది అనడంలో సందేహం లేదు
## వరంగల్ తూర్పు బీజీపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు



**వరంగల్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 30:**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన మన్ కీ బాత్ కార్యక్రమం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని వరంగల్ తూర్పు బీజీపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 33వ డివిజన్లో బీజేపీ జల్లా సీనియర్ నాయకులు చిలువేరు రాజేందర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వందవ విభాగం మన్ కి భాత్ కార్యక్రమంతో ముఖ్య అతిధిగా పాల్గొని స్థానిక కార్యకర్తలు నాయకులు అభిమానులతో కలిసి వీక్సించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన మన్ కి భాత్ కార్యక్రమంతో ప్రజలకు బీజేపీ మరింత చేరువ అవుతుందని అన్నారు. ఇప్పటివరకు దేశంలో వంద కోట్ల శ్రోతలకు చేరవైన ఏకైక కార్యక్రమంగా అభివర్ణించారు. సుమారు 21 కోట్ల మంది ఈ కార్యక్రమాన్ని వీక్షించగా, 41 కొట్ల మంది అప్పుడప్పుడు వీక్షించారని ప్రసార భారతి సీఈవో గౌరవ ద్వివేది, ఐఐఎం రోహతక్ డైరెక్టర్ ధీరజ్ పి.శర్మ వెల్లడించారని అన్నారు. మన్ కీ బాత్‌ను ఆల్ ఇండియా రేడియోకు చెందిన 500కు పైగా ప్రసార కేంద్రాలు ప్రసారం చేస్తున్నాయని తెలిపారు. ఏప్రిల్ 30 ఆదివారంతో మన్ కీ బాత్ వంద విభాగాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతదేశం ప్రజలకు శుభాకాంక్షలు తెలియ జేశారు. సుమారు 11 విదేశీ భాషల్లో మన్ కి భాత్ కార్యక్రమం ప్రసారం అవుతుందంటే ప్రపంచం దేశాలకు ఆదర్శంగా నిలుస్తుంది అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. దేశంలో మూడొసారి బిజెపి ప్రభుత్వం వస్తుంది అనడానికి నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి పథకాలు, ప్రజల ఆదరనే సజీవ సాక్ష్యం అన్నారు. ఈ సారి రాష్ట్రంలోను దేశంలో ముచ్చటగా మూడోసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కేశెట్టి భాస్కర్, మైదం వీరాస్వామి, వనం కార్తీక్, సామల అవినాష్, గోరంటల హరిబాబు, వలుస అమర్, దుస్స శివ కుమార్, స్థానిక ప్రజలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# సీఎం కేసీఆర్‌కు ఆత్మీయ శుభాకాంక్షలు

## వరంగల్ మేయర్ గుండు సుధారాణి



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూసేలా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజలు గర్వపడేలా సీఎం కేసీఆర్ నూతన సచివలయాన్ని హైదరాబాద్‌లో నిర్వించడమే కాకుండా ఆ సచివలయానికి విశ్వ మానవుడు, రాజ్యాంగ సృష్టికర్త డా.బిఆర్.అంబేద్కర్ పేరును పెట్టి ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలనే సదుద్దేశంతో ఆ మహనీయుని ఏరు పెట్టడం జరిగిందని ఇందులో భాగంగా ఆదివారం సీఎం కేసిఆర్ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర సచివలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి కేసిఆర్‌ను నూతన సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ మేయర్ గుండు సుధారాణి.

# దేశ ప్రజలను ఆకర్శించిన్ మన్‌కి భాత్ కార్యక్రమం

## రాష్ట్ర ఎస్సీ మోర్చ కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు



**వరంగల్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 30:**
మన్ కి భాత్ కార్యక్రమం భారతదేశ ప్రజల మనుసును దోచుకుందని రాష్ట్ర ఎస్సీ మోర్చ కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు అన్నారు. వందో ఎపిసోడ్ మన్ కి భాత్ కార్యక్రమం 32వ డివిజన్ అధ్యక్షులు ఒంటెల ప్రసాద్‌తో కలిసి ఆయన వీక్సించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజల బాగోగుల కొరకు నిరంతర సేవకై ఉద్యమిస్తున్న మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలతో మమేకమై తన మనసులోని భావాలను ప్రజలకు చేరవేసే మన్ కీ బాత్ దేశ ప్రజలకు చేరువ అయ్యిందన్నారు. నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, జాతీయ అంతర్జాతీయ సంబంధాలు, అభివృద్ధిలో పురోగతి, భారతదేశం సాధిస్తున్న విజయాలు, మన వంతుగా మద్దతు తెలుపుతున్న ఔన్నత్యాన్ని ఈ యొక్క సమావేశంలో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని బూత్ నాయకులు, స్వశక్తికిరన్ నాయకులు తమ్మే రేణుక, స్వాతి, కవిత, సుమలత, కుమార్, బిక్షపతి, మానస తదితరులు పాల్గొన్నారు.

# మేడే జెండాను కార్మికులు సగౌరవంగా ఏగురవేయాలి

## టి.బి.ఎస్.అర్.కెఎస్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ సాధిక్

**మామునూర్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 30:**



మేడే రోజున నగరంలోని భవన నిర్మాణ కార్మికుల ప్రతి అడాల్డో మేడే జెండాను సగౌరవంగా ఏగురవేయాలని టి.బి.ఎస్.అర్.కెఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ సాధిక్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ మేడే రోజు కార్మికుల దినంగా కార్మకులు ఎన్నో సమస్యలతో షోరాటాడుతూ మేడే రోజు కార్మిక సంఘాల నాయకుల నాయకత్వాన పునాదులు పడ్డాయని గుర్తు చేశారు. ఈ మేడే నుండి కార్మికులు ముందుకు నడిచి జెండా ఏగురవేసి సమస్యల సాధనకై నినాద స్వరం పెంచాలని అన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలను ఎండకట్టి, సంక్షేమ పథకాల అమలులో, సంక్షేమ పథకాల ఇన్సూరెన్స్ పెంపులో జాప్యం చేస్తున్న ప్రభుత్వాల తీరుకు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్న కార్మికుల బతుకుల కోసం వివిధ సంఘాల కమిటీలతో పని లేకుండ నాయకులు, కార్మికులు అంరూ ఏకమై కలిసి కట్టుగా నడిచి సమస్యలు సాదించుకొటానికై మేడేతో ముందుకు నడువాలని జిల్లా, మండల గ్రామాలలోని ప్రతి కార్మికున్ని విజ్ఞప్తి చేసారు.

## వంద విభాగాలు పూర్తి చేసుకున్న

# మన్ కి భాత్ కార్యక్రమం

## వరంగల్ ఈస్ట్ చింతల్ ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరం
## బీజేపీ ఐటీ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఆడెపు వెంకటేష్




**వరంగల్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 30:**
భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టత్మాకంగా ప్రవేశ పెట్టిన మన్ కి భాత్ కార్యక్రమం వంద విభాగాలు పూర్తి చేసుకుందని వరంగల్ జిల్లా బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్వర్లు తేలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఈస్ట్ చింతల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో కేర్స్ హోమియోపతీ హాస్పిటల్ వైద్యులు స్థానిక ప్రజలకు బిపి, ఘగర్, టేస్ట్ ఇతర అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చి మందులను ఉచితంగా అందజేసారు. ఈ సందర్భంగా అడెపు వెంకటేష్ మాట్లాడుతూ గత ఏడాదితో అందజేసారు. ఈ సందర్భంగా ఆడెపు వెంకటేష్ మాట్లాడుతూ గత ఏడాది తో పోలిస్తే ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని ప్రజలందరూ శక్తిని ఇచ్చే పానీయాలు సేవించాలని అన్నారు. నిరంతరం ఎండలో పనిచేసేవారు కనీసం గంటకి 10 నిమిషాలన్నా నీడలో ఉండి శరీరం డీహైడ్రేట్ కాకుండా శరీరాన్ని చల్లపరచడం అవసరం అన్నారు. కోసం మజిగ, షర్బత్, కొబ్బరి నీళ్ళు, సీజనల్ ఫ్రూట్ జ్యూస్ వంటివి తీసులోని ఎండ నివారణకు కాపాడుకోవాలని సూచించారు. ఉచిత శిభిరానికి సహకరిచిన వైద్యలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆకారపు శేఖర్, ఆడెపు మధుసూధన్, బంక రాజ్ కుమార్, జోగు రాజేంద్రప్రసాద్, కారపురిశ్రావణ్ చింతల్ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సఖి కేంద్రం సేవలను మహిళలు ఉపయోగించుకోవాలి



**వేలేరు ప్రభాతవార్త ఎఫ్రిల్ 30:**
మండల కేంద్రంలోని గొల్లకిష్టం పల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించడం నిర్వహించారు. సఖి సెంటర్ వేలేరు కేస్ వర్కర్ వి.వినీల మాట్లాడుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి శికు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నఖి వన్ స్టాఫ్ సెంటర్ నిర్వహించ బడుతుందని తెలిపారు. విడిపోయే భార్యాభర్తలను కైన్సిలింగ్ ద్వారా ఒకటిగా కలపడం చేస్తుందని వరకట్న లైంగిక వేదింపులు, ఆడపిల్లలు వద్దని అకారణ:గా గర్భాన్ని తీసెయ్యాలని ఇతర వేధింపులకు గురి చేయడం మహిళలకు బాలికలకు రక్షణ కల్పించడం కోసం సఖి వన్ స్టాప్ సెంటర్ కృషి చేస్తుందని తెలిపారు. న్యాయ సలహాలు పోలీస్, వైద్య సహాయం తాత్కాలికి వసతి వంటివి సఖి కంద్రం ద్వారా అందించ బడుతాయని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు బాలికలు 0870 2452112 లేదా టోల్ ఫ్రీ నంబర్ 181 కు సమాచారం తులిపి సహాయం పోందాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పూపర్‌వైజర్ రమాదేవి. పారామెడికల్ సబ్బంది కె.అరుణ, పాఠశాల ఉపాధ్యాయులు అంగన్‌వాడి టీచర్లు మహిళలు బాలికలు పాల్గొన్నారు.

# నరేంద్రమోడీ మన్‌కీ భాత్ వీక్షిస్తున్న పార్టీ శ్రేణులు

**మామునూర్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 30:**
భారతీయ జనతా పార్టీ ఖిలా వరంగల్ మండలంలోని 43, 17వ డివిజన్లలోని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్‌కీ భాత్ 100 ఎపిసోడ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రోగ్రాంకు రాష్ట్ర నాయకులు, డివిజన్ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా మాజీ ఎమ్మెల్యేలు మొలుగూరి బిక్షపతి, కొండేటి శ్రీధర్, పూర్వ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఇంచార్జి బన్న ప్రభాకర్, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు గోదాసి చిన్నా, 17వ డివిజన్ ఇంచార్జి నవీన్ యాదవ్, తుమ్మ సమ్మిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సుధర్శన్ రెడ్డి, 43వ డివిజన్ అధ్యక్షులు మల్లాడి రామ్ రెడ్డి, మైదా అజయ్ కుమార్, మైదం అభిలాష్, మన్నె సాంబయ్య, యాడాల సమ్మయ్య, తరగల రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాహితమే లక్ష్యంగా పని చేసే వారంతా జర్నలిస్టులే

**- డిజెఎఫ్ జాతీయ అధ్యక్షులు**

**మానసాని కృష్ణారెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రజాహితమే లక్ష్యంగా పని చేసే వారంతా జర్నలిస్టులేనని డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణా రెడ్డి అన్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి దార మధు సమక్షంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా డిజెఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణా రెడ్డి హాజరై మాట్లాడుతూ అక్షర యోధులకు చిన్న పెద్ద తారతమ్యం లేదని చాటిచెబుతూ జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన ప్రగతి శీల పాత్రికేయ ఐక్య కూటమే డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేసే చిన్న, మధ్య శ్రేణి, పెద్ద పత్రికలతోపాటు యూట్యూబ్ న్యూస్ ఛానెల్లు, వెబ్, డిజిటల్ మీడియా ప్రతినిధులంతా జర్నలిస్టులుగా గుర్తించి వారందరికీ అన్నిప్రభుత్వ రాయితీలు, సంక్షేమ పథకాలు అందించాలని డిజెఎఫ్ ప్రధాన లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా డిజిటల్,



వెబ్ మీడియాలతోపాటు చిన్న, మధ్య శ్రేణి పత్రికల్లో పని చేసే అక్షర సైనికులందరికీ అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించే ఆశయంతో డిజెఎఫ్ జాతీయ స్థాయిలో అక్షర పోరాటం చేస్తోందని అన్నారు. జర్నలిస్టులందరికీ వారి కుటుంబ సభ్యులతోపాటు ఉచిత కార్పొరేట్ వైద్యం, వారి పిల్లలకు ఉచిత కార్పొరేట్ విద్య అందించాలని, జర్నలిస్టులకు కుటుంబ సభ్యులతోపాటు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని, పాత్రికేయులందరికీ న్యూస్ స్టూడియోలు, ప్రింటింగ్ మిషన్లు ఏర్పాటు చేసుకోవడానికి వడ్డీలేని రూ.10లక్షల నుంచి రూ.50లక్షల వరకు సబ్సిడీ రుణాలను అందించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వృత్తిలో భాగంగా మరణిస్తే వారి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు చేస్తే 10 ఏళ్లతో కూడిన కారాగార శిక్ష విధించాలని అన్నారు. జర్నలిస్టులకు శాసన మండలిలో సభ్యుడు తప్పక ఉండేలా చూడాలన్నారు. జర్నలిస్టుల అభివృద్ధి కార్యక్రమాల అమలు విషయంలో అక్రిడేషన్ అనే నిబంధనను పూర్తి ఎత్తివేసి అర్హులైన జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని అన్నారు. అనంతరం డిజెఎఫ్ పెద్దపల్లి జిల్లా కమిటీని నియమించారు. జిల్లా అధ్యక్షులుగా సబితం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా ఇంజం సాంబ శివ రావులను నియమించినట్లు ప్రకటించారు. పూర్తి స్థాయి కమిటీ త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో డిజెఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు వెంకట్ మోటపలుకుల, పిఆర్ఓ సిద్ధు బాతరాజ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ జాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంతం యాదగిరి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మల్లయ్య, మహర్షి, సభ్యులు కల్లెపల్లి సతీష్, ఆరెపల్లి శ్రీదేవి, సూర్యకుమారి, ప్రదీప్, సమీర్, జైపాల్, కుమార్ తదితరులున్నారు.

# ముంజం హరీష్ కుటుంబానికి రూ.7.50లక్షలు అందజేసిన కమిటీ

**- సబ్ కాంట్రాక్టర్లు అందజేసిన ఎక్స్‌గ్రేషియా ఇది**

**- మరో 7.50లక్షలు తర్వాత ఇవ్వాలని నిర్ణయం**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) బాధిత మృతుడు ముంజం హరీష్ కుటుంబానికి శనివారం నాడు 7.50లక్షల రూపాయలు అందజేశారు. ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియా చేసిన మోసానికి ముంజం హరీష్ 2022 ఆగస్టు 27వ తేదీన కమాన్‌పూర్ ఏరియాలో బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన విషయం విధితమే. ఆ తరువాత గోదావరిఖనిలో ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సహాయార్థం అఖిల పక్షం కమిటీని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటిచందర్ నియమించారు. ఆ కమిటీ ముంజం హరీష్ కుటుంబానికి 29లక్షల రూపాయల ఆర్థిక సహాయంతోపాటు ఆయన భార్యకు ఉద్యోగం, తదితర హాయం చేస్తామని చెప్పారు. కానీ ఈ 29 లక్షల రూపాయలు ఇప్పటి వరకు పూర్తి కాలేదు. అసలు చనిపోయిన హరీష్ 7లక్షల రూపాయలు ఇచ్చినవి కాగా, ఆయన దగ్గర వసూలు చేసిన దళారుల నుంచి 7లక్షల రూపాయలు వసూలు చేసి 14లక్షల రూపాయలు ఇప్పటి వరకు అందజేశారు. మిగిలిన 15లక్షల రూపాయలకు గాను 7.50లక్షల రూపాయలు శనివారం ఇచ్చారు. మిగిలిన మరో 7.50లక్షల రూపాయలు కేసు పూర్తయ్యే నాటికి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ముంజం హరీష్ కుటుంబానికి సబ్ కాంట్రాక్టర్ల ద్వారా ఇప్పించిన మొత్తం ఇదే అని చెప్పవచ్చు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో కోల్‌కత్తా నగరానికి చెందిన ఫైవ్ స్టార్ లాజిస్టిక్స్ కంపెనీ కాంట్రాక్టర్ నుంచి హైదరాబాద్‌కు చెందిన మెయిన్ కాంట్రాక్టర్ నుంచి సబ్ కాంట్రాక్ట్ గోదావరిఖని ప్రాంతానికి చెందిన ఇద్దరు టిఆర్ఎస్-బిఆర్ఎస్ నాయకులు మోహన్ గౌడ్, గుండు రాజు అనే ఇద్దరు నాయకులు సబ్ కాంట్రాక్ట్ పొందిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరు సబ్ కాంట్రాక్టర్ల ద్వారా ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల కుంభకోణం జరిగిన నేపథ్యంలోనే కాంట్రాక్టు కార్మికునిగా పని చేసిన ముంజం హరీష్ ఆ ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగం నుంచి తొలగించాక డబ్బులు పోయిన బాధలో ఏ ఆధారం లేదని నిరాశ చెందిన ముంజం హరీష్ ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు అప్పుడు సదరు సబ్ కాంట్రాక్టర్లు ఆయన దగ్గర డబ్బులు వసూలు చేసిన మరో ఇద్దరిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు పూర్తయిన తరువాత మిగిలిన డబ్బులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులలో ఆత్మహత్య చేసుకున్నాక తర్వాత కూడా బాధితులకు సబ్ కాంట్రాక్టర్ల నుంచి డబ్బులు ఇప్పించడంలో జాప్యం జరగడాన్ని ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు.

# మనువాదాన్ని తరిమికొట్టేందుకు ప్రజాస్వామ్య వాదులందరూ ఏకం కావాలి

**- భారత్ బచావో జాతీయ**

**నాయకులు గాదె ఇన్నయ్య**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

దేశంలో సామ్రాజ్యవాదులు చొరవడిన కారణంగా కులతత్వం, మతత్వం, ఫాసింజం పెరిగిపోయి దేశం ప్రమాదంలో ఉందని, దేశంలోని ప్రజాస్వామ్య వాదులంతా ఏకమై దేశాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఆసన్నమైందని, అందుకు భారత్ బచావో కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని భారత్ బచావో జాతీయ కమిటీ నాయకులు గాదె ఇన్నయ్య పేర్కొన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పెద్ద కలువలలో ఏర్పాటు చేసిన జిల్లా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ అంధకారం అవుతుందని అన్నారు. భూమిలో ఏ పంట సాగు చేయాలో వారే నిర్ణయించే పరిస్థితులు వచ్చాయని అన్నారు. దేశాన్ని కాపాడుకునేందుకు ఆర్ఎస్ఎస్, బిజెపిలోని హిందుత్వ మనువాదాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. మనుస్మృతిని వ్యతిరేకించాలని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం పెద్దపల్లి జిల్లా కమిటీ 26 మందితో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సోమయ్య, భారత పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మాదన కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఓదెల జడ్పిటిసి సభ్యులు గంట రాములు, బిఎస్‌పి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దాసరి ఉషా, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ముడిమడుగుల మల్లన్న, ఎరుకల రాజన్న పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం

**- వేలాదిగా పాల్గొని తిలకించిన భక్తులు**

**- టిటిడి ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహణ**

**- భక్తులకు 20వేల తిరుపతి లడ్డూలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తిరుమల తిరుపతి దేవ స్థానం వారిచే పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం



సాయంత్రం 5గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానం కల్యాణానికి వేదికగా మారింది. తిరుమల తిరుపతి దేవస్థానం వారి అర్చక బృందంచే తిరుమల నుంచి తీసుకు వచ్చి ఉత్సవ మూర్తులకు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా శ్రీ అలివేలు మంగ పద్మావతి వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. స్వామివారి కల్యాణం కోసం బెంగళూర్ నుంచి ప్రత్యేకంగా పలు రకాల పుష్పాలు, గజమాలలు, తాయారు బిట్లు, మార్పుడు మాలలు తీసుకు వచ్చారు. ఈ మహోత్సవానికి




హాజరైన భక్తులందరికీ ఎమ్మెల్యే తిరుపతి నుంచి 20వేల లడ్డూలను పంపిణీ చేశారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణకు ఏర్పాట్లు చేశారు. కల్యాణం వద్ద భారీ ఏర్పాటు చేపట్టారు. కల్యాణోత్సవం కోసం మైదానంలో జర్మన్ హాంగర్స్‌తో రెయిన్ ప్రూఫ్ వేదిక ఏర్పాటు చేశారు. కల్యాణ మహోత్సవానికి హాజరయ్యే భక్తులు సతీసమేతంగా కూర్చునేందుకు ఏర్పాటు చేశారు. వెంకటస్వామి స్వామి కల్యాణం కోసం ప్రత్యేక మండపం ఏర్పాటు చేశారు. శ్రీవారి కల్యాణం ప్రతీ ఒక్కరూ వీక్షించే విధంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. మైదానంలో టవర్ లైటింగ్‌తోపాటు ఫ్లై సౌండ్ సిస్టం ఏర్పాటు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్యారీ కేడింగ్ ఏర్పాటు చేశారు. మంచినీటి వసతితోపాటు ఇతర సౌకర్యాలు కల్పించారు. అయితే స్వామివారి కల్యాణం సమయంలో వర్షం కారణంగా కొంత అంతరాయం ఏర్పడినప్పటికీ అంతా సజావుగానే సాగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్వామివారిని వేడుకున్నారు. నియోజక వర్గ ప్రజలకు మరింత సేవ అందించే అవకాశం తనకు మరోసారి కల్పించాలని కోరుకున్నారు.

# ఘనంగా కన్యకాపరమేశ్వరి దేవి జయంతి వేడుకలు

**జనగామ టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

జనగామలోని వైశ్యభవన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించుకున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, నగరేశ్వర, శ్రీసీతారామచంద్రస్వామి ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా నాల్గవ రోజున అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం 101యజ్ఞగుండాల చే 404వైశ్యుల దంపతులచే ఎంతో కన్నుల పండువగా జనగామ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా పెద్దఎత్తున యజ్ఞాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈయజ్ఞానికి అమ్మవారి కృపతోడు కావడంతో ప్రకృతి సహితం సహకరించి అమ్మవారి ఆశిస్సులు అందిం చిందని సంతోషంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో జనగామ ప్రముఖ సిద్ధాంతి శ్రీమాన్ సంపత్కుమార కృష్ణమాచార్య, జనగామ ప్రముఖ వేదపురోహితులు రశ్రీమాన్ అప్పయ్య శాస్త్రీ, జనగామలోని వేదపండితులు, పురోహితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు పజ్జూరి గోపయ్య మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సుల వల్లే ఎలాంటి ఇబ్బందులు జరగకుండా యజ్ఞాన్ని నిర్విఘ్నంగా చేయగలిగామని తెలిపారు. ఇక ముందు కూడా అందరి సహాయ సహకారాలతో జరగబోయే కార్యక్రమాలను దిగ్విజయంగా చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు పజ్జూరి గోపయ్య, బుద్ధరమేష్, కోశాధికారి రామిని రాజేశ్వర్, జైనరమేష్, మహంకాళి హరిశ్చంద్రగుప్తా, పజ్జూరి లక్ష్మీనర్సయ్య, కొత్తూరు శ్రీనివాసులు, గందే వేణు, తడకమళ్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి వార్త

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కుంకుమార్చన

**పాలకుర్తి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**



పట్టణ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో పంచగుళ్లలోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ఆదివారం కుంకుమ అర్చన, ఓడిబియ్యం, ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు గంగురఘుశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చారగొండ్ల సదానందం, చిదర జగదీష్, బజ్జూరి వేణుగోపాల్, కృష్ణమూర్తి, బోనగిరి కృష్ణమూర్తి, రమేష్, చారగొండ్ల ప్రసాద్, రత్నాకర్, మాదంశెట్టి భాస్కర్, రాపాక సోమశేఖర్, బాలనర్సయ్య, చారగొండ్ల రవి, అరూరి రవి, నాగరాజు, రమేష్, రవి, గజ్జి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

### దళితబంధులో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ సమీపాన అంబేద్కర్ విగ్రహం వద్ద మండల ఇన్‌చార్జి గోవింద్ ఇసాక్ అధ్యక్షతన నిరసన వ్యక్తంచేశారు. ఆదివారం జరిగి ఈ కార్యక్రమంలోదళితబంధులో జరిగిన అవినీతి మీద సీఎం కేసీఆర్ చరనయలు తీసుకోవాలని, అవినీతి చేసిన ఎమ్మెల్యేల చిట్టా బహిర్గతం చేయాలని డిమాండ్‌చేశారు. ఎమ్మెల్యేలు అవినీతిచేశారని ఆ చిట్టా తనవద్ద ఉందని సీఎం ప్రకటించిన నేపథ్యంలో ఈ కేసును సుమోటోగా హైకోర్టు తీసుకోవాలని, దళితబంధులో లంచం తీసుకున్న ఎమ్మెల్యేల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వారిని ఎన్నికల్లో అనర్హులుగా ప్రకటించాలన్నారు. లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో చాడ ఏలియా, గాదెశ్రీధర్, చింత ఎల్లయ్య, నలిమేల నాగరాజు, ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్, గుర్రం నవీన్, మేడ యాకస్వామి, యాదగిరి, పాల్గొన్నారు.

### సిద్ధార్థలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**చెన్నారావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

చెన్నారావుపేటలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో ఆదివారం పూర్వ విద్యారుల్థ సమ్మేళనం నిర్వహించారు. గురుకులంలో 2002-03 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్నారు. ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని పాఠశాలలో చదువుకున్న రోజులను స్మరించుకున్నారు. నాడు భోదించిన ఉపాధ్యాయులతో వారి అనుబంధాన్ని పంచుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గురుకులం కరస్పాండెంట్ కందిగోపాల్‌రెడ్డి వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్, విజేందర్, రాములు, సుహాసిని, విద్యార్థులు కార్తిక్, సుకన్య, గౌతమి, స్రవంతి, రాంచందర్, మోహన్‌లాల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారికి మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

**చెన్నారావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



మండలంలోని అమీనాబాద్ గ్రామంలో చిన్నారిని మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదివారం ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన జన్ను స్రవంతి స్వామి దంపతుల కూతురు స్నేహిత సారిఫంక్షన్ వేడుకలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, తూటి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, రాజేందర్, నర్సునాయక్, ఉపసర్పంచ్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి జయంతోత్సవం



**నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

వైశాఖ శుద్ద దశమి వాసవి కన్యకాపరమేశ్వరి జన్మదినం సందర్భంగా నర్సంపేట వాసవి కన్యకాపరమేశ్వరి జయంతోత్సవం నిర్వహించారు. ఉదయం శ్రీ శివాంజనేయ దేవాలయం నుండి ఆర్యవైశ్య సంఘ సభ్యులు పవిత్ర నది జలకలశాలతో ఊరేగింపుగా వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంకు వచ్చి అమ్మవారికి 108 కలిశాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం వాసవి హోమము, అమ్మవారికి శింగిరికొండ రజిని మాధవశంకర్ అమ్మవారికి సారె పెట్టినారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు అంచూరు కృష్ణమూర్తి, నాగమల్లి కృష్ణమూర్తి, పిన్న రామనాథం, వంగేటి గోవర్ధన్, మాదారపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### అవినీతి ఎమ్మెల్యేల చిట్టా బహిర్గతం చేయాలి



**రఘునాథపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

దళితబంధుప థకంలో అవినీతి ఎమ్మెల్యేల చిట్టా బహిర్గతం చేయాలని మహాజన పార్టీ రాష్ట్రనాయకులు కోయిల మల్లేశ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని స్థానిక బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు మహాజన సోషలిస్ట్‌పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్రనాయకులు కొయ్యడ మల్లేశ్ పాల్గొని మాట్లాడుతూ దళితబంధు పథకంలో రూ.2నుంచి 3లక్షలు లంచం తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టాను సీఎం కేసీఆర్ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు అవినీతిచేశారని ఆ చిట్టా తనవద్ద ఉందని సీఎం ప్రకటించిన నేపథ్యంలో ఈ కేసును సుమోటోగా హైకోర్టు తీసుకోవాలని, దళితబంధులో లంచం తీసుకున్న ఎమ్మెల్యేల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వారిని ఎన్నికల్లో అనర్హులుగా ప్రకటించాలన్నారు. లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కొడిదేటి కుమార్, జేరిపోతుల సుధాకర్, అబ్బయ్య, నరసింహులు, దేవస్వామి, ఎల్లయ్య, రంగుశ్రీనివాస్, రాజు, వినయ్, బ్రహ్మం, నర్సిరెడినడ, విక్రమ్, అఖిల్, అరవింద్ పాల్గొన్నారు.

### అభివృద్ధి చెందుతున్న గ్రామాలు



**చిల్పూర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో నాల్గవ వార్డులో ఆదివారం రూ.30లక్షల నిధులు మంజూరు కాగా 12లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని గ్రామసర్పంచ్ కేసిరెడ్డి ప్రత్యూష మనోజ్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే రాజయ్యకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సాగునీటి సాధన కమిటీ కన్వీనర్ కేసిరెడ్డి మనోజ్‌రెడ్డి, ఉపసర్పంచ్ గోగిడి అనురాధ, రంగు హరీష్, మామిడాల లింగారెడ్డి, వార్డుసభ్యులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

### నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

నేడు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల నష్టం, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ నిమిత్తం జిల్లా అధికారులను, మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించి పంటలు, ఆస్తి పశువుల ప్రాణ నష్టం అంచనా వేయడానికి సర్వే నిర్వహించడం కోసం అధికారులను నియమించబడిన నేపథ్యంలో వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలందు గమనించి సోమవారం రోజు కలెక్టర్‌కార్యాలయానికి రావద్దని ఆయన కోరారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూరునాగారం, ములుగు

# వేజ్‌బోర్డును బీఎంఎస్ పరిష్కరిస్తుంది

**రాజకీయ జోక్యం పోవాలంటే**

**బీఎంఎస్‌ను ఎన్నుకోవాలి**

**కొత్తకాపు లక్ష్మారెడ్డి**

*భూపాలపల్లి, ఏప్రిల్30, ప్రభాతవార్త*

కోలిండియాలో 11వ వేజ్‌బోర్డును బీఎంఎస్ పరిష్కరిస్తుందని, సింగరేణిలో రాజకీయ జోక్యం పోవాలంటే బీఎంఎస్‌ను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని బీఎంఎస్ జాతీయ బొగ్గు గనుల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. గోదావరిఖనిలో ఆదివారం బీఎంఎస్ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించగా కొత్తకాపు లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సింగరేణి యాజమాన్య నిర్లక్ష్యం, కేసిఆర్ ప్రభుత్వ పనితీరుతో సింగరేణి మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచిఉందని అన్నారు. రాష్ట్ర పవర్ యుటిలిటీస్ నుండి సింగరేణి బొగ్గు, విద్యుత్ బకాయిలు సుమారు రూ. 25 వేల కోట్లు



బకాయిలుగా చేరుకున్నాయన్నారు. తెలంగాణ వస్తే సింగరేణిలో 45 నూతన బొగ్గు గనులు వస్తాయని ప్రకటించిన కేసిఆర్ నేడు నడుస్తున్న బొగ్గు గనులను ప్రైవేట్ వారికి బొగ్గు ఉత్పత్తి చేసేందుకు అనుమతి ఇచ్చి నూతన ఉద్యోగాలకు గండికొట్టారని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం బొగ్గు బ్లాకుల టెండర్లలో పాల్గొనటానికి 5 లక్షలకు ఒక్కటి చొప్పున 5 టెండర్ ఫారాలను తీసుకొని ఒరిస్సాలో టెండర్లు వేసి సింగరేణిలో మాత్రం పాల్గొనలేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో సింగరేణి కార్మికులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కోలిండియాలో కార్మికులకు అలవెన్సులపై ఐటీ మాఫీ ఉండగా సింగరేణిలో ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. కోలిండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు మస్టర్‌లకు 935 చెల్లిస్తుండగా సింగరేణి మాత్రం 435 చెల్లించి శ్రమదోపిడి చేస్తున్నారని ఆరోపించారు. కోలిండియాలో కార్మికుల అలవెన్సులపై టాక్స్ రియంబర్స్‌మెంట్ ఇస్తుండగా సింగరేణిలో ఎందుకు అమలు చేయటం లేదని అన్నారు. బొగ్గు గని కార్మికుల 11వ వేజ్‌బోర్డు సమస్యను బీఎంఎస్ పరిష్కరిస్తుందని వెల్లడించారు. భూపాలపల్లి ఏరియాకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు దాసకట్ల నర్సింగరావును బీఎంఎస్‌లో చేరినందున వర్కింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి మాధవ్‌నాయక్, రాష్ట్ర కార్యదర్శి మండ రమాకాంత్, కార్యవర్గ సభ్యులు పులి రాజిరెడ్డి, యాదగిరి సత్తయ్య, పేరం రమేష్, అప్పాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంధుపై మాట తప్పిన సీఎం కేసీఆర్

*భూపాలపల్లిరూరల్, ఏప్రిల్30, ప్రభాతవార్త*



రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు అభివృద్ధి చెందితేనే పురోగతి సాధిస్తుందని భావించిన సీఎం కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన బీసీ బందుపై సచివాలయం ప్రారంబించిన సందర్బంగా ఎందుకు ప్రకటన చేయలేదని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్‌గౌడ్ ప్రశ్నించారు. ఆదివారం పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ కులాలకు బీసీ బందు ప్రకటించి 10 లక్షల చొప్పున మంజూరు చేస్తామని గతంలో ప్రకటించటం జరిగిందన్నారు. బీసీ కులవృత్తులు రోజు రోజుకు చితికిపోతున్న క్రమంలో అనేకమైన బీసీ కులాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కార్పొరేషన్, ఎంబీసీ కార్పొరేషన్, 12 బీసీ కులాల ఫెడరేషన్లు నామమాత్రంగా నిధులు లేకుండా ఉత్సవ విగ్రహాలుగా మారాయని అన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీలలో రిజర్వేషన్లు ఎత్తివేసి బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ కేటాయించకుండా బీసీ విద్యార్థులు ఉన్నత చదువులు చదవకుండా కుట్రలు చేస్తున్నారని, బీసీలకు 20 వేల కోట్ల రూపాయలతో సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని మహేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు.

## రాములోరి తలంబ్రాల పంపిణీ

*గణపురం, ఏప్రిల్30, ప్రభాతవార్త*



రాములోరి తలంబ్రాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి శ్రీ సీతారాములు కళ్యాణం తలంబ్రాలను గణపురం మండలం చెల్పూర్ శ్రీరామదాసు భక్త మండలి ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేశారు. కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అర్చకుల మంత్రోచ్చారణల మధ్య శ్రీరాములోరి తలంబ్రాలను నిక్షిప్తం చేసి భక్తులకు గుండా సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామదాసు భక్త మండలికి చెందిన శ్రీరామదాసు తిరుపతి, తిరుపతమ్మల స్వంత వరి పొలంలో పండించిన వడ్ల గింజలను చేతిగోటి వేళ్లతో ఒలవగా సాక్షాత్తు శ్రీ సీతారామచంద్రస్వామి వారి తలంబ్రాలకు ఉపయోగించారు. అట్టి తలంబ్రాలను ఆదివారం గణపురం, భూపాలపల్లి మండలంలోని పలువురు భక్తులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో లెంకలపల్లి రమేష్, యాంసాని వెంకటేశ్వర్లు, శ్రీపతి శ్రీనివాస్, సంకటి రవీందర్, అంకిరెడ్డి రవి, రేగూరి కిరణ్, సూదిపాక వెంకన్నబాబులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయాలి

*భూపాలపల్లి, ఏప్రిల్30, ప్రభాతవార్త*




ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకటేష్ కార్మిక వర్గంను కోరారు. పట్టణంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలోని కార్మికులు హక్కుల కోసం పోరాడి అసువులు బాసి అమరవీరుల కోసం సాధించుకున్న మేడేను సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పెంట రవి, చిలకాని రాజయ్య, రవి, రమేష్, మోహన్, రాజమౌళి, సారంగపాణి, ఒడెలు పాల్గొన్నారు.

## మన్‌కీ బాత్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు

*భూపాలపల్లి, ఏప్రిల్30, ప్రభాతవార్త*



దేశ ప్రధాని నిర్వహించిన మన్‌కీ బాత్ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామంలో బీజేపీ అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, భూపాలపల్లి కారల్‌మార్క్స్‌కాలనీలో జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్, సుభాస్‌కాలనీలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, బట్టు రవి, శాంతినగర్‌లో ఏదునూతుల నిశిధర్‌రెడ్డి, జంగేడులో దొంగల కుమార్, వేశాలపల్లిలో వేశాల సత్యవతి, ఫక్కీర్‌గడ్డలో జోగుల కుమార్, సామల మధుసూదన్‌రెడ్డి, మెయిన్‌రోడ్డులో కోరే సుధాకర్, పెద్దకుంటపల్లిలో సునిత, కృష్ణకాలనీలో ఆసం సురేష్, జవహర్‌నగర్‌లో నాంపల్లికుమార్, కారల్‌మార్క్స్ కాలనీలో ఒరగంటి భగవాన్, కాసీంపల్లిలో జోరుకృష్ణ, క్వార్టర్స్‌లో కంబాల రాజయ్య మన్‌కీ బాత్ పాల్గొన్నారు.

## దళిత ఫిట్ సెక్రటరిని తొలగించటం సరికాదు

*భూపాలపల్లి, ఏప్రిల్30, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఫిట్ సెక్రటరిగా పనిచేస్తున్న కొచ్చెర్ల రవికుమార్‌ను తొలగించటం సరికాదని సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ ఎవి రావు, భూపాలపల్లి ఏరియా వైస్ ప్రసిడెంట్ బందెల చందర్‌రావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటికే 1వ గని ఫిట్ సెక్రటరిగా 5 సంవత్సరాలుగా కార్మిక పక్షాన పనిచేసిన రవికుమార్‌ను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు తొలగించటం జరిగిందని అన్నారు. భూపాలపల్లి ఏరియాలో ఒక దళితుడు ఫిట్ సెక్రటరిగా పనిచేస్తుండగా అగ్ర కులానికి చెందిన వారికి అట్టి పదవిని కట్టబెట్టడం పట్ల తీవ్రంగా ఖండించారు. భూపాలపల్లి ఏరియాలో 5243 మంది కార్మికులుండగా అందులో 1981 మంది దళిత కార్మికులు ఉన్నారని గుర్తు చేశారు. ఫిట్ సెక్రటరీపై ఏమైనా ఆరోపణలు ఉంటే మరో దళిత నాయకునికి అట్టి పదవిని కేటాయించాలని డిమాండ్ చేశారు.

## మెపా ఆధ్వర్యంలో క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఎంఈపీఏ) మెపా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేష్ ముదిరాజ్ సమక్షంలో మెపా డైరీ, క్యాలెండర్, మాస పత్రికలను ఆవిష్కరించారు. కొత్తగూడెంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం నూతన జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా నాయిని రాజేష్, ప్రధాన కార్యదర్శిగా బండారి సాగర్, పగడాల శ్రీనివాస్, సానబోయిన రాజు, గుంట హనుమంతరావు, దువ్వసంపత్, రాగుల హరీష్, కోల నాగవర్మ, సొప్పరి క్రాంతి, సొప్పరి రజనీకాంత్, బుర్ర సతీష్, గొలుసు నవీన్, నందా గురుమూర్తిలతో పాటు మహిళా వింగ్ జిల్లా అధ్యక్షురాలిగా సొప్పరి జ్యోతి, కాసబోయిన సుజాత, నాయిని రజిత, బోళ్లబోయిన లక్ష్మీ, నెల్లి స్వప్న, గాయత్రి, బండారి శ్రావణసంధ్యలను నియమించారు.

## ముగిసిన పెద్దమ్మతల్లి కొలుపులు

*ములకలపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :*



మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన పెద్దమ్మతల్లి కొలుపు ఆదివారం ముగిసాయి. ములకలపల్లి మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామంలో ఈసం వెంకటేశ్వర్లు - పార్వతి దంపతులు ప్రతి ఏడాది నిర్వహిస్తూ వస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగిన పెద్దమ్మతల్లి కొలుపులు కన్నుల పండవగా సాగింది. అడవిలోనుండి నరుకులు ఊరేగింపుగా తీసుకువచ్చి పందిరిమీదా వేస్తారు. ఆకరిరోజు అగ్నిగుండం తొక్కడంలాంటి ప్రధాన ఘటాలు ఆకర్షణీయంగా నిలుస్తాయి. అనంతరం భక్తులు మొక్కులు తీరుస్తారు. ఆదివారం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి కిషోర్, ఈసం రాజారావు, బాలరాజు, కృష్ణ, శ్రీను, హరినాథ్, సీతారాములు, శివ, ఈసం పొట్టి, రాజులు, గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొని కొలుపుని విజయవంతంగా నిర్వహించారు.



# చెరువులను గుత్తా పట్టిన మట్టి మాఫియా

## - రోజుకు లక్షల్లో వ్యాపారం - జెసిబి ప్రోక్లైనర్లతోమట్టి తోడుడు



ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్

డిమాండ్‌కు తగ్గట్టుగా మట్టిదొరకపోవడంతో మట్టికొరత తీవ్రంగా ఉండటంతో మట్టి మాఫియాకు చెరువులపై తమ చూపు పడింది. దీంతో చెరువులను గుత్తాపట్టి రోజుకు లక్షల రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారు .ఈ వ్యాపారం చేసేవారిలో మెజార్టి అదికారపార్టీ మద్దతు దారులే. ఇరిగేషన్ శాఖ మైనింగ్ ,రెవిన్యూ శాఖల అనుమతి లేకుండానే రాత్రి పగలు అనే తేడా లేకుండా అవసరాన్నిబట్టి ఈతోలకాలు కొనసాగుతాయి.అదికారులకు ప్రతిపక్షాలకు అదికారపార్టీకి తెలిసినా ప్రత్యక్షంగా చూసినా ఏమి మాట్లాడరు.ఒక వేళ్ల అదికారులకు పిర్యాదు చేసినా ఏలాంటి ఫలితం ఉండటంలేదని అందుకే పిర్యాదు చెయ్యడంలేదని ఒక నేత తెలిపాడు. అక్రమ తోలకాలు జరిగినా ఇందులో రోజు కూలీలకు ఏలాంటి ప్రయోజనం ఉండదు



ఏలాంటి ఉపాది కూడా దొరకదు.ఈ మట్టిమాఫియా జెసిబిలను పోక్లైనర్లతో మట్టితోడి ట్రాక్టర్లు టిప్పర్లలో లోడ్ చేసి పంపుతారు.గతంలో బయ్యారం మండలంలోని దొమ్మరిదాని చెరువు నుండి ప్రోక్లైనర్‌తో టిప్పర్లలో నింపి కాంట్రాక్టర్ తోలకాలు చేస్తున్న విషయంను నేరుగా జిల్లాఅదికారికే గ్రామసర్పంచ్ ,ఉపసర్పంచ్‌లు పిర్యాదు చేసినా ఫలితం లేకపోగా తిరిగి యదావిదిగానే తోలకాలు కొనసాగిన విషయం విదితమే.ఇరిగేషన్ శాఖ కు పిర్యాదు చేస్తే అనుమతిలేదు కాని తాము ఏమిచెయ్యలేమని చేతు ఎత్తేసారు.అందుకు కారణం కూడాలేక పోలేదు సదరుకాంట్రాక్టరు అదికార పార్టీకిచెందినవాడు కావడమే కారణం. పిర్యాదు చేసింది ప్రతిపక్ష సర్పంచ్ .



అదికారపక్షంగా ఉంటే ఈ అక్రమ తోలకాలకు ఇబ్బంది ఉండదు అనే దానికి వారం రోజులుగా బయ్యారం మండలంలోని జగత్‌రావ్ పేట పరిదిలోఉన్న కారుకొండ చెరువునుండి బాలాజిపేట జిపి పరిదిలో ఉన్న సాయికుంట, వెంట్రాం పురం పరిదిలో ఉన్న రుక్కమ్మ కుంట చెరువులనుండి ఎవ్వరి అనుమతి లేకుండా మట్టితోలకాలు కొనసాగిస్తున్నారు.ఈ తోలకాలు రాత్రి పూటేమికాదు అదికారులు తమ విదుల్లో ఉన్నసమయంలోనే ఆ తోలకాలు కొనసాగుతున్నాయి. కాంట్రాక్టర్లు తాము చేపట్టిన రోడ్లకు సైడ్ మట్టి మోరీలకు,బ్రిడ్జీలకు కూడా ఈ చెరువుల మట్టినే ఉపయోగిస్తున్నారు. మరికొందరు మట్టినే వ్యాపారంగా మల్చుకుని



రోజుకు లక్షలు సంపాదిస్తున్నారు. ఈ సంపాదనలో మొత్తం ఈ మట్టిమాపియా జేబులోకే పోతాయో.. లేదంటే ఇందులో బాగస్వాములకు ఎంత ముట్ట జెబుతారో తెలియదు.కాని మట్టి లాభసాటి వ్యాపారం ఎవ్వరి నుండి కూడా ఎలాంటి వత్తిడి ఉండదు భయపడాల్సి పనిలేదు కాని అదికార పార్టీకి దగ్గరా ఉంటే చాలు. ప్రజలు కూడా ప్రశ్నించలేక ప్రేక్షలుగానే మిగిలారు.

# బిజెపిలోకి ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్టీసి కార్మికులు

### - నరేంద్రమోడీ పాలనకు ఆకర్షితులైన ఆర్టీసి కార్మికులు -బిజెపితోనే అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం -వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

వరంగల్ , ప్రభాతవార్త ఎప్రిల్ 30:

భారతదేశం ప్రధాని నరేంద్రమోడీ పాలనకు ఆకర్శితులైన ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్టీసి కార్మికులు బిజెపిలో చేరుతున్నారని వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. ఆదివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉర్సు గుట్ట రంగలీల మైదానం నుండి బయలు దేరిన ఆర్టీసి కార్మికుల బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్టీసి కార్మికులు భారతీయ మజ్దూర్ యూనియన్ (బి.ఎం.ఆర్) రాష్ట్ర బిజెపి



అధ్యక్షులు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ సమక్షంలో బారతీయ జనతా పార్టీలోకి చేరడం రానున్న రోజుల్లో బిజెపి గెలుపుకు శుభసూచకం అన్నారు. కార్మిక కర్షక వర్గాలు బిజెపిని కోరుకుంటున్నారని దేశ భద్రత ప్రజల భద్రత బిజెపితోనే సాధ్యం అవుతుందని అన్నారు. బిఆర్ఎస్ అవినీతి పాలనకు బిజెపి మాత్రమే చరమ గీతం పాడుతుందని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం మాత్రమే లక్షల కోట్లు సంపాందించుకుందని అనగారిని వర్గాలు ఇంకనూ అట్టడుగుకు పోయారని రానున్న ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తేనే సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు జలగం రంజిత్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు బండి సాంబయ్య యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి రవిందర్ రెడ్డి, మైదం వీర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్వార్ధుల ఆత్మీయ సమ్మేళనం

### ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య
### పూర్వపు ప్రధానోపాధ్యాయులు రామ్ నరసింహా చార్యులు

హసన్ పర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 30:

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను ఎంతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధిస్తారని రాష్ట్రపతి అవార్డు గ్రహీత పూర్వపు ప్రధానోపాధ్యాయులు రామ్ నరసింహ చార్యులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో వివిద గ్రామాలకు చెందిన పదవ తరగతి 1991 92 సంవత్సరంలో చదువు కున్న పూర్వ విధ్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. రాష్టపతి అవార్డు గ్రహీత పూర్వపు ప్రధానోపాధ్యాయులు రామ్ నరసింహ చార్యులు తోటి ఉపాధ్యాయులు హజరై ప్రభుత్వ హైసూల్‌లో ప్రార్థన గీతం ఆలపించి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. అనంతరం ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలో ఉన్న మిత్ర కన్వన్షన్‌హాల్‌లో చదువుల తల్లి సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్బంగా రామ్ నరసింహ చార్యులు మాట్లాడుతూ పూర్వవిధ్యార్థులు అన్నిరంగాల్లో రానించడం అభినందనీయం అన్నారు. జన్మనిచ్చింది తల్లిదండ్రులే అయినా విధ్యార్థుల జీవితాల్లో వెలుగులు. విజ్ఞానాన్ని నింపేది ఉపాధ్యాయులే అని తెలినారు. వారి కుటుంబ స్థితిగతులు తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తదనంతరం ప్రధాన ఉపాధ్యాయున్ని శాలువాతో ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. ఈ కార్యక్ర



మంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రుద్రయ్య సమ్మిరెడ్డి లక్ష్మీకాంతారావు శ్రీమతి పద్మావతి నరేందర్ రెడ్డి నరసింహామూర్తి శ్రీధర్ రావు రహీం కొమురయ్య సాంబమూర్తి ఆర్గనైజర్స్ విధ్యార్థిని విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

.........................

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ కడియం

వేలేరు ప్రభాతవార్త ఎప్రిల్ 30:



మండల కేంద్రంలోని మల్లికుదుర్ల గ్రామంలో జడ్పిటిసి చాడ సరిత అత్త చాడ వినోద, బొల్లెపెల్లి కుమార స్వామి, బట్టు మౌనిక, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మృతుల కుటుంబాలను పరమార్శించి వారికి తన ప్రగాడ సానుభూతిని సంతాపం తెలిపారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కెసిరెడ్డి సమ్మిరెడ్డి, సర్పంచ్ గోదల రాజిరెడ్డి, గుజ్జుల రాంగోపాల్ రెడ్డి, సర్పంచ్ జోడుముంతల రమేశ్, ఎంపిటిసి బాల్లే వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు విజయపూరి మల్లిఖార్జున్, ఏలూరి వీరయ్య, శంకర్ రావు, మాజీ ఎంపిపి రవిందర్ రావు, పిఎసి డైరెక్టర్ బైరబోయిన ఘట్టయ్య, మాజీ ఉపసర్పంచ్‌లు మారబోయిన రాజు, అండీరు రవిందర్, నాయకులు అవునూరి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్‌పి మండల కన్వీనర్‌గా రామంచ

వేలేరు ప్రభాతవార్త ఎప్రిల్ 30:



మహాజన షోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి) మండల కన్వీనర్‌గా మండలంలోని పీచర గ్రామానికి చెందిన రామంచ యేసు మాదిగను నియమించినట్లు ఆ పార్టీ జిల్లా ఇంచార్జి మంద రాజు మాదిగ తెలిపారు. ఈ సంధర్బంగా రామంచ యేసు మాట్లాడుతూ వేలేరు మండలంలోని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. అలాగే మహాజన షోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి)ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో మండల కన్వీనర్‌గా నియమించిన పార్టీ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, జిల్లా ఇంచార్జి రాజు మాదిగకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేలేరు ధర్మాసాగర్ మండల ఇంచార్జీలు శాంతి సాగర్ మాదిగ, కనకం రాజయ్య మాదిగ, అక్కల శంకర్ మాదిగ, కళ్యాణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మేడేను కార్మిక సంఘాలు జయప్రదం చేయాలి

మాముసూర్ ప్రభాతవార్త ఎప్రిల్ 30:



పెట్టుబడి దారులు వ్యవస్త నుండి కార్మిక విముక్తికై చేసిన పోరాటం ప్రపంచం నలుమూలల విస్తరించి నేడే మేడే జెండా రెపరెప లాడుతూ కార్మికుల పక్షాన పోరాటానికి ఊతం ఇస్తుందని బిఎస్ఆర్‌కెఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేముల కొండ సంపత్ అన్నారు. కామల్ల ఐలన్న త్యాగాల పలితంగా అవతరించిన బిఎస్ఆర్‌కెఎస్ కార్మిక సంఘం కార్మికుల కోసం పోరు చేస్తూ ఎన్నో కార్మిక సంక్షమ పథకాలను సాదించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని కార్మికులు కార్మిక నాయకులు కమిటీలతో సంభందం లేకుండా బిఎస్ఆర్‌కెఎస్ కలిసి నడుస్తూ ఇంకిన్ని పథకాలు సాధించుటకై ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా జిల్లాల్లో మండలాల్లో గ్రామాల్లో పెద్ద ఎత్తున జెండా ఎగుర వేయాలని బిఎస్ఆర్‌కెఎస్ కార్మిక కమిటి తరుపున విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ,ఎస్టీ,బిసిల హక్కుల సాధనే జైభారత్ లక్ష్యం

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఎస్సీ,ఎస్టీ,బిసిల హక్కుల సాధనే జైభారత్ లక్ష్యమని జైభారత్ జాతీయ ఉపాధ్యక్షులు గండు వెంకన్న అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో జరిగిన జైభారత్ సామాజిక విప్లవ రణభేరి జిల్లా శాఖ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ.....కుల నిర్మూలన కోసం పనిచేసిన నారాయణగురు, పూలే, అంబేద్కర్, గాంధీ, థక్కర్‌పాపా, లోహియా వంటి నాయకుల అశయంతో జైభారత్ పనిచేస్తుందన్నారు. అనంతరం ఎస్టీ పోరాట వేధిక రాష్ట్ర అధ్యక్షులు శ్రీను మాట్లాడుతూ షెడ్యుల్ తెగల, షెడ్యుల్ కులాల అభ్యున్నతికి ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు జైభారత్ పోరాటం చేస్తుందని పలువురు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జైభారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జైభారత్ ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధరావత్



యాకుబ్, జిల్లా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో కార్యాలయంను ప్రారంభించిన మంత్రి

గోదావరిఖని, ప్రభాతవార్త.



హైదరాబాద్‌లో నూతన సచివాలయ ప్రారంభోత్సవం సందర్భంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన తన కార్యాలయాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు.

## చండీ యాగం నిర్వహించిన కార్పొరేటర్ దంపతులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని జవహార్‌నగర్‌లోని జయ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్, సంతోష్ రావు దంపతులు చండీయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా యాగం చేపట్టిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగుండం ప్రజలను చల్లంగా చూడాలని ఈ సందర్భంగా వారు వేడుకున్నారు.

## 49వ డివిజన్‌లో ఈద్ మిలాప్ జమాతే ఇస్లామియా కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త.




రామగుండం కార్పొరేషన్ 49వ డివిజన్ అశోక్‌నగర్‌లోని ఎస్‌ఆర్‌ఆర్ పంక్షన్ హాల్‌లో కార్పొరేటర్ సనా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ జమాతే ఇస్లామియా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, 300 మహిళలు పాల్గొన్నారు.

## బొక్కల వాగు నీటిని బొగ్గుల నీరుగా మార్చిన సింగరేణి

**- కలుషిత నీటిలో ప్రాణాలు కోల్పోతున్న జల చరాలు**

**- కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ సురేందర్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



మంథని ప్రాంత ప్రజలకు తాగునీరు, సాగునీటిని అందించే బొక్కలవాగు నేడు సింగరేణి నిర్వాకం మూలంగా అది ఆనవాలు కోల్పోయి పిల్లకాలువగా మారి కలుషిత నీటితో ప్రవహించటంతో దాని పరివాహక ప్రాంతాల ప్రజలు, పశువులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని బొక్కలవాగుపైన ఇరిగేషన్ అధికారులు దృష్టిసారించి స్వచ్ఛమైన నీటిని అందించేలా చూడాలని కాం గ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అడ్యాల శివారులోని బొక్కల వాగు పరివాహక ప్రాంతాన్ని ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేని అదికారులు వారి అవసారల నేపథ్యంలోల బొక ్కలవాగును కుదిస్తూ చిన్నదిగా చేయటంతో పాటు ఇదే వాగులోకి సింగరేణి వ్యర్థాలను వదిలేయటం బ్లాస్టింగ్ సమయంలో వచ్చే దుమ్ముధూళీ కూడ దీనిలో కలువటంతో బొక్కలవాగునీరు పూర్తిగా కలుషితంగా మారిపోతుందని ఆయన పేర్కొన్నారు. అడ్యాల, రచ్చపల్లి వద్ద బొక్కలవాగును చిన్న పిల్లకాలువగా మార్చి దాని స ్వరూపాన్నే సింగరేణి అధికారులు మార్చివేశారని ఆయన పేర్కొన్నారు. సింగరేణి బ్లాస్టింగ్ ద్వార ఏర్పడే దుమ్ము, ధూళీ, బొగ్గుతో పాటు వ్యర్థపదార్థాలు నేరుగా బొక్కలవాగులోకి చేరటంతో వాగులోని నీరు నల్లరంగులోకి మారిపోతుందని ఈ నీటిని తాగే పశువులు అనే రోగాల బారిన పడతుండగా, నీటిలోని జలచరాలు చనిపోతునా ్నయని ఆయన తెలిపారు. అడ్యాల నుండి మల్లెపల్లి వరకు ఉన్న గ్రామాల ప్రజలు ఈ బొక్కలవాగునీటిని తాగటంతోపాటు ఇతరాత్ర అవసరాలకు ఈనీటినే ఉపయోగిస్తారని దీనితో ప్రజలు ఆనారోగ్యపాలవుతున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా సింగరేణి ద్వార కలుషితం అవుతున్న బొక్కలవాగు నీరు కన్నాల ప్రాజెక్టుకు చేరటంతో ఈ ప్రాజెక్టు కింద ఉన్న దాదాపు 9 చెరువులకు కలుషితమైన నీరు చేరుతుందని వీటికి కింద 3వేల ఎకరాలమేరకు రైతుల ఆయకట్టు ఉందని ఆయన తెలిపారు. ఇదే కలుషితమైన నీటితో వ్యవసాయానికి ఉపయోగించటంతో పంటదిగుబడి తక్కువ రావటంతోపాటు పంటలకు వివిధ రకాల తెగుళ్ల వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. కన్నాల ప్రాజెక్టు వద్ద నీరునిలిచి ఉండటంతో ఈ నీటిలోని జలజరాలు చనిపోతుండటంతో వాటి మూలంగా విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుందని ఆయన తెలిపారు. మంథని పట్టణ శివారులో ఉన్న బొక్కలబాగు చెక్‌డ్యాం వద్ద చేపలుసైతం వాటికవే చనిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. దీనిపైన ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టిసారించి సింగరేణి బ్లాస్టింగ్ వ్యర్థాలు, బొగ్గ ధూళిని బొక్కలవాగులోకి చేరకుండా తగిన విధంగా చూడాలని అదేవిధంగా అడ్యాలవద్ద పిల్లకాలువగా మారిన బొక్కలవాగును వెడల్పు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమస్యపైన త్వరలో బొక్కలవాగు పరివాహక రైతులతో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందిస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట రైతులు అయిలి ప్రసాద్, తోకల మల్లేశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బొడ్రాయి పండగకు ఎంపి రవిచంద్ర విరాళం

ఇనుగుర్తి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



మండలంలోని కోమటిపెల్లి బొడ్రాయి పండగకు ఎంపి వద్దిరాజు యరవిచంద్ర రూ.5లక్షల విరాళం అందచేసినట్లు అగ్రామ సర్పంచ్ నీలం యాకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దెల బిక్షపతి,రామచంద్రు, రణధీర్, మూర్తి, యాక సాయిలు, వెంకన్న, కోంరయ్య, బ్రహ్మం, నాగయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

ఇనుగుర్తి,ఏప్రిల్ 30,ప్రభాతవార్త



మండల కేంద్రంలో వీరబ్రహేంద్రస్వామి 330వ ఆరాధన మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించినట్లు సంఘం అధ్యక్షులు ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కలియుగంలో సజీవ సక్షాలతో కాలజ్ఞాన మహిమలను నేటి మానవ తరాలకు చూపిస్తున్న మహానుభావుడు శ్రీ మద్వీరాట్ పోతులూరి వీరబ్రహేంద్రస్వామి అన్నారు.ఈ కార్యక్రమంలో వీరబ్రహేంద్రస్వామి సంఘం ఉపాధ్యక్షులు తమనపల్లి పూర్ణచారీ, ఉమేష్, హరీష్, రాజు, బ్రహ్మయ్య, చంద్రయ్య, రామ సొక్కయ్య,సోమేశ్వర చారీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొప్పులను సన్మానించిన జిల్లా ప్రజాప్రతినిధులు, కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను పెంచే విధంగా అద్భుతంగా నిర్మించిన నూతన సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో నూతన సచివాలయ ప్రారంభోత్సవం సందర్భంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తన ఛాంబర్‌లో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఎమ్మెల్సీ రమణ, పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎర్రకుంటతండాలో గుడుంబా దాడులు

**గూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రకుంట తండా శివారులో ఆదివారం గుడుంబా దాడులు నిర్వహించినట్లు గూడూరు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. తండా శివారులోని అటవీ ప్రాంతంలో గుడుంబా కాస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఆదివారం దాడులు నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా వెయ్యి లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 8 లీటర్ల గుడుంబా సీజ్ చేసినట్లు తెలిపారు. ఇందుకు బాధ్యుడైన ఎర్రకుంట తండాకు చెందిన బోడ సురేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కేసముద్రం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మండలంలోని విలేజ్ కేసముద్రం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరానికి చెందిన పదవతరగతి విద్యార్థులు రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమ్మేళనంలో పాల్గొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఏ రంగంలో ఉన్నా ఇంకా అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమ్మేళన వేడుకలో పూర్వ విద్యార్థులు మడిపల్లి వెంకటేష్, శతకోటి నరేష్, జనగాం శ్రీకాంత్, ముబారక్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయం వద్ద జెపిఎస్‌ల ధర్నా

**గూడూరు, ఏ ప్రిల్ 30, ప్రభాతవార్త**



తమ సర్వీసులు రెగ్యులర్ చేస్తూ గ్రేడ్-4 పంచాయతి కార్యదర్శులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతి కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. ఈమేరకు మండలంలోని జెపిఎస్‌ల సంఘం ఆధ్వర్యంలో గూడూరు మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయతి కార్యదర్శులు ఆదివారం ధర్నా చేపట్టారు. కార్యాలయ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. సమ్మె శిబిరంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, రమేష్‌లతో పాటు పలువురు జెపిఎస్‌లు పాల్గొన్నారు.

## జెపిఎస్‌ల సర్వీసులు రెగ్యులర్ చేయాలి

**కేసముద్రం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న జూనియర్ పంచాయతి కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిశీలించి పరిష్కరించాలని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు తెలంగాణ శ్రీనివాస్ నాయక్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు కేసముద్రం మండల కేంద్రంలో జెపిఎస్‌ల నిరవధిక సమ్మె శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి వారికి తన సంఘీభావం తెలిపాడు. తండాలు, గూడాలలో తమ సేవలందిస్తూ మోడల్ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దుతూ ప్రభుత్వానికి పేరు తెస్తున్న జెపిఎస్‌లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెపిఎస్‌ల సంఘం మండల అధ్యక్షుడు సుమంత్‌తో పాటు పలువురు జెపిఎస్‌లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలి**

**రైతులు మద్దతు ధరను పొందాలి : చైర్మెన్ తోట రమేష్**

**మంగపేట ఏప్రిల్30, ప్రభాతవార్త**



మంగపేట మండలంలోని కమలాపురం, పూరేడుపల్లి, రాజుపేట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం రైతు సేవా సహకార సంఘం చైర్మెన్ తోట రమేష్ ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యమైన, తాలు లేని ధాన్యాన్ని ధానయ ం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకుని మద్దతు ధర పొందాలని ఆయన రైతులను కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలని అపుడే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని రమేష్ అన్నారు. రైతులు బయట మార్కెట్‌లో తక్కువ ధరలకు ధాన్యాన్ని రైతులు అమ్మ వద్దని ఆవిధంగా అమ్మి నష్ట పోద్దని రైతులను కోరారు. రైతులు ధాన్యాన్ని తాలు శాతం లేకుండా చూడాలని తాలు లేకుండా ధాన్యాన్ని అమ్మితే ఎటువంటి కోతలు ఉండవని ఆయన అన్నారు. రైతులు నాన్యమైన ధాన్యాన్ని మిల్లర్లకు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ కాడబోయిన నరేందర్, డైరెక్టర్లు శిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, రైతులు సమన్వయ సమితి జిల్లా సభ్యులు పచ్చా శేషగిరిరావు, దుగ్గిళ్ళ క్రిష్ణ, ఎడ్లపెల్లి సత్యనారాయణ, ముళ్ళపూడి సత్యనారాయణ, వేమా పద్మారావు, పర్వతాల యాదగిరి, కోరుకొప్పుల రాంబాబు, ఆయూబ్, సాధు రామక్రిష్ణ, పిల్లలమర్రి నాగరాజు, సెంటర్ ఇంచార్జి కాసర్ల చంద్రం, వీర్ల గోపాల్, కర్రి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం



**కేసముద్రం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మండలంలోని కేసముద్రం విలేజ్‌లో ఉన్న శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద ఆదివారం ఆరాధన మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షుడు బొల్లోజు నరసింహాచారి దంపతులు పూజలో పాల్గొని ఆరాధన క్రతువు నిర్వహించారు. ఆరాధనోత్సవాల అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు తాడూరి ఉమేష్‌శర్మ, పత్తిపాక శ్యామ్‌కుమార్‌చారిలు ఆరాధనోత్సవ పూజలు చేసారు. సంఘ ప్రతినిధులు రాజేంద్రచారి, వెంకటాచారి, రామ్మోహనచారి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వంటా వార్పుతో విఓఎల నిరసన



**గూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

తమకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐకెపి విఓఎలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా గూడూరు మండలానికి చెందిన విఓఎలు కూడా ఏప్రిల్ 17 నుండి సమ్మెబాట పట్టి మండల కేంద్రంలో ప్రతినిత్యం నిరసన కార్యక్రమాల ద్వారా ఆందోళనను కొనసాగిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం సమ్మె శిబిరం వద్ద విఓఎలు వంటా వార్పు కార్యక్రమం చేపట్టి తమ నిరసన తెలిపారు. రోడ్డుపైనే వంట చేసుకొని అక్కడే భోజనం చేసారు. మండలానికి చెందిన పలువురు విఓఎలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం భూమి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. జమ్మికుంట శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పాఠశాలలో స్వర్ణ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా పాఠశాల ఆవరణలో ఆదివారం రోజున నూతన భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, పాఠశాల ప్రారంభ ప్రబంధకారిణి అధ్యక్షులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, పాఠశాల ప్రారంభ కార్యదర్శి చొక్కా రావు, పాఠశాల ప్రారంభ ప్రధానాచార్య పూజారి సాంబయ్య, సరస్వతి విద్యాపీఠ విభాగ్ ప్రముఖ కాటం రవీందర్, సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తెల్ల రాజమౌళి, డాక్టర్ చెట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజిరెడ్డి, ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి అధ్యక్షులు శీలం శ్రీనివాస్, గుండా తిరుపతయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు దిడ్డి రాము, పాతకాల రమేష్, రావికంటి నీలకంఠం, మామిడి ఐలయ్య, బాదం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



**- శిశు మందిరాల అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా..... తుమ్మేటి సమ్మిరెడ్డి**

శిశు మందిరాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని జమ్మికుంట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి పేరు తెచ్చుకునే విధంగా విద్యను బోధిస్తారని ఉపాధ్యాయులను కొనియాడారు. అంతేకాకుండా సమాజానికి సేవ చేసే విద్యార్థులుగా పేరొందినారని గుర్తు చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు తట్టుకుని విద్యాపీఠం నిలదొక్కుకోవడం పూర్వ విద్యార్థుల ఘనతేనని ఆయన మెచ్చుకున్నారు.

# సీఎం కేసిఆర్ తెలంగాణ సచివలయంను అద్భుతంగా తీర్చిదిద్దారు

## దేశంలోనే గొప్ప కట్టడంగా రూపుదిద్దుకుంది... మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
సీఎం కేసిఆర్ తెలంగాణ సచివలయంను అద్భుతంగా తీర్చిదిద్దారు దేశంలోనే గొప్ప కట్టడంగా రూపు దిద్దుకుందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం డా.బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివలయం నూతన భవనాన్ని ప్రారంభించి అందులో 6వ ఫ్లోర్‌లోని తన ఛాంబర్‌లో అడుగిడిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖర్‌రావును కలిసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు. అనంతరం ఎఫ్-1, 27వ గదిలో తన ఛాంబర్‌లో సకుటుంబ సమేతంగా తన సిబ్బందితో కలిసి పూజలు చేసి తన సీటులో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆసీనులయ్యారు. కొత్త మండలాలకు ఐకేపి భవన నిర్మాణాల అనుమతిపైలుపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తొలి సంతకం చేశారు. కస్టమర్ హైర్ సెంటర్ల ఫైల్‌ను నూతన సచివలయ భవనంలో మంత్రి దయాకర్‌రావు తొలగి సంతకం చేశారు. ఒక్కో సెంటర్‌ను రూ. 25లక్షలతో ఏర్పాటు చేయనున్నామన్నారు. తన సతీమణి ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషాదయాకర్‌రావు, తన కుటుంబ సభ్యులతో నూతన భవనంలోకి అడుగు పెట్టారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్, ములుగు కలెక్టర్ కృష్ణ, ఆదిత్య, మహబూబాబాద్ కలెక్టర్ శశాంక్, జనగామ కలెక్టర్ శివలింగయ్య, భూపాలపల్లి కలెక్టర్ భవేష్‌మిశ్రాలు హాజరై మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇండియన్ ఐకాన్ జాతీయ పురస్కారం అందుకున్న మోహనకృష్ణభార్గవ



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ఉత్తమ లఘుచిత్ర దర్శకుడిగా దాదాసాహేబ్ ఫాల్కే2023 పురస్కారంతోపాటుగా సామాజిక సాహిత్య సేవారంగాలలో ఇండియన్ ఐకాన్ జాతీయ పురస్కారంను జనగామ బిడ్డ మోహనకృష్ణ భార్గవ అందుకున్నారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఎల్‌వి.ప్రసాద్ డిజిటల్ ఫిల్మ్ ల్యాబ్ వేదికగా ఆర్‌కె.కళా సాంస్కృతిక ఫౌండేషన్, తాండవం -దిస్కూల్ ఆఫ్ కూచిపూడి వారి సంయుక్త ఆధ్వర్యంలో దాదాసాహెబ్ ఫాల్కే 154వ జయంతి సందర్భంగా జాతీయ పురస్కాం ప్రధానోత్సవం నిర్వహించారు. ఈసభలో ప్రముక సినీతారలు, దర్శకులు, నిర్మాతల సమక్షంలో నిర్వాహకుల చేతుల మీదుగా జనగామ జిల్లాకు చెందిన ప్రముఖ సామాజిక కవి, రచయిత, లఘుచిత్ర దర్శకుడు డాక్టర్ ఎక్కలదేవి మేహనకృష్ణ భార్గవను ఘనంగా సత్కరించారు. ఆర్‌కె.కళాసాంస్కృతి సంస్థ నిర్వహించిన లఘుచిత్ర పోటీలో మోహనకృష్ణ దర్శకంత్వలో రూపొందిన 'నవశకం-ఈతరం రైతన్న ప్రస్థానం' ఉత్తమ లఘుచిత్రంగా ఎంపికైంది. కాగా, మోహనకృష్ణ సాహిత్యంలో ఇటు సామాజిక రంగంలో చేస్తున్న సేవల గురించి ఇండియా ఐకాన్‌జాతీయ పురస్కారాన్ని ప్రధానం చేశారు. అతిథులుగా చేతులమీదుగా శాలువ, మెమెంటో, పుష్పగుచ్చం ప్రశంసాపత్రాలను అందించి ఘనంగా సత్కరించారు. మోహనకృష్ణ మాట్లాడుతూ తనకు అరుదైన గౌరవాన్ని అందించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నటి గీతాసింగ్, నటుడు నిఖిల్, జీవా, అజయ్‌ఘోషీ, రామ్‌లక్ష్మణ్, సూర్యతేజ, మూసా అలీఖాన్, డాక్టర్ రంజిత్, బ్రహ్మయ్యచారి, సునామి సుధాకర్, జబర్దస్త్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్, అథ్లెటిక్స్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## సీఐ రాఘవేందర్

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**
స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ జనగామ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాక్సింగ్, అథ్లెటిక్స్ ఉచిత శిక్షణ శిబిరాన్ని సీఐ అల్లె రాఘవేందర్ ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా మానసిక ఉల్లాసం శరీర ధారుడ్యం కలుగుతుందన్నారు. శివునిపల్లి స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సీఐ తెలిపారు. శిక్షణ శిబిరం మే 1నుంచి 31వరకు ప్రతీ రోజు ఉదయం 6.30గంటల నుంచి 8గంటల వరకు సాయంత్రం 4.30గంటల నుంచి 6.30గంటల వరకు ఉంటుందని కోచ్ ఈ.రాజు తెలిపారు. శిక్షణలో చేరువారు 8247742746 / 9885697125 నంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పీఈటీ అసోసియేషన్ ప్రెసిడెంట్ అనంతపురం ప్రవీణ్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, గజ్జెల రాజు, గట్టు మనోహర్ పాల్గొన్నారు.




# మంత్రి సత్యవతిని సత్కరించిన కలెక్టర్, ఎస్పీ



**ములుగు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ములుగు జిల్లా ఇంచార్జీ మంత్రి సత్యవతి రాథోడ్‌ను ములుగు కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలంలు శాలువా కప్పి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను పెంచే విధంగా అత్యద్భుతంగా నిర్మించిన నూతన సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు ఎస్పీ హాజరయ్యారు. మూడవ ఫ్లోర్ లో మహిళా, శిశు మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తన ఛాంబర్‌లో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ప్రారంభమైన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం

## ముఖ్యమంత్రి, మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఘనంగా ప్రారంభమైంది. నూతన సచివలయం ప్రాంగణంలో రాజ్యాసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర యాగశాలను సందర్శించి వేద పండితుల ఆశీస్సులు తీసుకున్న అనంతరం అక్కడే ఉన్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారీలకు పుష్పగుచ్చాలిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత రవిచంద్ర రాజ్యసభ సభ్యులు బండి ప్రార్థసారథిరెడ్డి లోకసభలో బిఆర్‌ఎస్ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావులతో పాటు కేసిఆర్‌ను కలిసి పుష్పగుచ్చాలిచ్చి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపడంతో పాటు ఎంపిపిలు, రవిచంద్ర, ప్రార్థసారథిరెడ్డి నాగేశ్వరరావు, మంత్రులు తన్నీరు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్, గంగుల కమలాకర్, వీ.శ్రీనివాస్‌గౌడ్, జి.జగదీష్‌రెడ్డిల ఛాంబర్లను సందర్శించి వారికి కూడా ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆజయ్ కుమార్ ఛాంబర్‌లో ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు కలవగా ఎంపీలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సచివలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీలు, రవిచంద్ర, ప్రార్థసారథిరెడ్డి, నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్‌కుమార్, ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ఆర్థిక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారెడ్డి, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్, ఐఏఎస్ అధికారి అశోక్‌రెడ్డి తదితర ప్రముఖులు పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తదనంతరం ఎంపిలు, రవిచంద్ర ప్రార్థసారథిరెడ్డి, నాగేశ్వరరావు, సచివలయం ప్రాంగణంలో జరిగిన ముఖ్యమంత్రి కేసిఆర్ సభలో పాల్గొన్నారు.





# బిఎస్‌పి మండల అధ్యక్షుడుగా వినయ్

**బయ్యారం ఏప్రిల్ 30 ప్రభాతవార్త:**
బహుజన సమాజ్‌పార్టీ ( బిఎస్‌పి) మండల అద్యక్షుడుగా మండలకేంద్రానికి చెందిన కొత్త వినయ్‌బాబును నియమించారు. బిసియువజన సంఘం రాష్ట్ర ఉపాద్యక్షుడుగా కొనసాగుతున్న వినయ్ అదివారం రాష్ట్ర పార్టీకార్యాలయంలో బిఎస్పీ రాష్ట్రఅద్యక్షుడు డాక్టర్ అర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో బిఎస్‌పిలో చేరాడు. వినయ్‌కి కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. వినయ్‌తో పాటు 20మంది బిఎస్పీలో చేరారు. వినయ్‌ను మండల అద్యక్షుడి నియమిస్తూ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గార్లమండల అద్యక్షుడు అజ్మీర వెంకన్న తమ్మిశెట్టి శ్రీరాములు, సాయికుమార్, గణేష్, నరేష్ ,ఉదయ్ వెంకట్, రాంప్రసాద్, లోకేష్ వాసు తదితరులు పాల్గోన్నారు.



# మంత్రిని కలిసిన గోవింద్ నాయక్

**ములుగు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే మరో మైలురాయి డా. బి. ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం అని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ నూతన సచివాలయాన్ని నిరి ్మంచడం ఒక ఎత్తయితే, దానికి డా. బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం చారిత్రాత్మకమని ఆయన తెలిపారు. అనంతరం స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

